తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
గురువారం 29 -05-2024 పేజీ :-20

## రాజీవ్ యువవికాసం లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలి

- రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల లిస్ట్ తయారు చేయాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో ఇసుక కొరత లేదు
- ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనాలి
- వర్షాల దృశ్య అప్రమత్తంగా ఉండాలి
- టెలికాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

8లో

# రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక పూర్తి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి ప్రతినిధి, మే 28 (ప్రజా జ్యోతి): రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసి ఒక లక్ష రూపాయల లోపు లబ్ధిదారులకు జూన్ 2న మంజూరు ఉత్తర్వులు జారీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం రాజీవ్ యువ వికాసం పథకం అమలు, విధివిధానాలపై హైదరాబాద్ నుండి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచనలు జారీ చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద నిరుద్యోగ యువతి యువకులకు స్వయం ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో వారి సామర్థ్యంపై నమ్మకం పెట్టీ రాజీవ్ యువ వికాసం ద్వారా దాదాపు 650 కోట్ల రూపాయల సబ్సిడీ ఇచ్చి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. ఆయా జిల్లాలో నియోజకవర్గాల వారీగా వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా స్క్రూటినీ చేసిన అనంతరం జిల్లా కలెక్టర్, సంబంధిత ఇంచార్జి మంత్రి ఆమోదంతో లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందనీ అన్నారు. వచ్చిన దరఖాస్తులను నాలుగు కేటగిరీలుగా విభజించి రూ. 50 వేల నుండి లక్ష రూపాయల వరకు దరఖాస్తు చేసుకున్న వాటిని జూన్ 2 నుంచి 9వ తేది వరకు మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందించాలని చెప్పారు. మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులకు జూన్ 20 వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించి 30వ తేదీ వరకు గ్రౌండింగ్ అయ్యే విధంగా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. రూ. 1 లక్ష నుండి రెండు లక్షల వరకు జూలై మాసంలో రూ. 2 లక్షల నుండి 3 లక్షల వరకు ఆగస్టు మాసం, 3-4 లక్షల వారికి సెప్టెంబర్ మాసంలో ఇదే విధానంలో మంజూరు చేసి యూనిట్లు గ్రౌండింగ్ చేయాల్సి ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాకు మొత్తం 134.93 కోట్లు సబ్సిడీ రూపంలో మంజూరు కాగా 28110 దరఖాస్తులు వచ్చాయి. రాజీవ్ యువ వికాసం కింద వనపర్తి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు కలుపుకొని 50 వేల రూపాయల యూనిట్ల కొరకు 2777 యూనిట్లు మంజూరు కాగా కేవలం 364 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. అదేవిధంగా లక్ష రూపాయల యూనిట్లు 2045 మంజూరు కాగా కేవలం 796 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. అత్యధికంగా 4లక్షల రూపాయల యూనిట్లు మంజూరు కొరకు 21227 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

## పిత్రి వాగును శుభ్రం చేస్తున్న ఐజ మున్సిపాలిటీ

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మే 28:

అల్లంపూర్ నియోజకవర్గం ఐజ మండలం మున్సిపాలిటీ సమీపమున ఆనుకొని ఉన్న ప్రీతి బిర్జీ ముండ్ల కంపుతో మరియు మునిగిపోయిన కంపు వాసనతో ఉండడంతో ఇట్టి విషయాన్ని మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కి తెలపడంతో వెంటనే స్పందించిన సంపత్ కుమార్,మున్సిపాలిటీ కమిషనర్ తో మాట్లాడి హిటాచి ఏర్పాటు చేసి దాదాపు మూడు కిలోమీటర్ల మేర శుభ్రం చేసే కార్యక్రమాన్ని బుధవారం ఐజ పట్టణ కమిషనర్ తో కలిసి కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు.బింగి దొడ్డి చెరువు నుండి మొదలయ్యే ఈ వాగు ఐజ పట్టణానికి దాదాపు 5 కిలోమీటర్ల వరకు కొనసాగుతుంది ఈవాగు దశాబ్దాలుగా ముండ్ల కంచెలతో మురుగుతో పేరుకుపోయి వర్షాకాల సమయంలో వాగు నీళ్లన్నీ ఇండ్ల మధ్యకు వచ్చి ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది.గత ప్రభుత్వాలతో అనేక పర్యాయాలు ప్రజలు విన్నవించిన ప్రయోజనం లేకపోయింది ఈవాగుతో ఉన్న ప్రమాదాన్ని సంపత్ కుమార్ కి తెలపడంతో అటు విషయాన్ని స్పందించిన సంపత్ కుమార్ తక్షణమే శుభ్రం చేసే ఏర్పాట్లను చేయడం జరిగింది.ఐజ ప్రజలు , రైతులు,సామాన్యులు,హర్షిస్తున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సైదులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆర్ శ్రీధర్, మేకల నాగిరెడ్డి,కౌన్సిలర్ గిత్తల దేవరాజు,ఎస్ సి సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్ మద్దిలేటి,మాజీ కౌన్సిలర్ రాజు నారాయణ,నాయకులు బసవరాజు,అధికార ప్రతినిధి మైనర్ బాబు,దేవేంద్ర,మల్లికార్జున్ ఇతర రైతులు నాయకులు పాల్గొన్నారు.



## రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు జూన్ 2న మంజూరీ పత్రాలు

- మొదటగా రూ. 50 వేలు, రూ. లక్ష లోపు కేటగిరీల వారికి అందజేత
- లబ్ధిదారులు యూనిట్లు స్థాపించి ఆర్థిక పురోగతి సాధించేలా పర్యవేక్షణ
- కలెక్టర్లతో వీ.సీలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క వెల్లడి

సంగారెడ్డి ,మే 28 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి

యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద ఎంపికైన లబ్దిదారులకు రాష్ట్ర అవతరణ దినోత్సవమైన జూన్ 2న మంజూరీ పత్రాలు (ప్రొసీడింగ్స్) అందజేయడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావులతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లతో బుధవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాజీవ్ యువ వికాసం పథకంపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం

మిగతా 8లో



## నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి కొండంత అండ

రాయపోల్ మే 28 ప్రజా జ్యోతి: నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా నిలుస్తుందని తాజా మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు బండారు దేవేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి ఆదేశాల మేరకు సీఎంఆర్ఎఫ్ చెక్కును దౌల్తాబాద్ మండలపరిధిలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన జనగామ భూదయ్యకు 1,75,000 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగింది. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు చెందిన వారు ఎవరైనా హాస్పిటల్లో తీసుకున్న వారికి అండగా ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు యాదవ రెడ్డి, టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు రమేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు, బిఆర్ఎస్ ఉప అధ్యక్షులు వెంకటయ్య, దౌల్తాబాద్ వికలాంగుల అధ్యక్షులు నర్సింలు, లక్ష్మీనారాయణ, గడ్డం నరసింహా, నారాయణ, బోటుకు సత్తయ్య, రమేష్, ప్రభాకర్, భాస్కర్, వెంకటయ్య, సురేందర్, నాగయ్య పాల్గొన్నారు.

## గడ్డిమందు తాగి వివాహిత మృతి



తొగుట మే28( ప్రజా జ్యోతి): పురుగుల మందు తాగి విహాయిత మృతి చెందిన సంఘటన తోట మండలం పెద్ద మాసాన్ పల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం ఇంద్రనగర్ కు చెందిన నర్ర మౌనిక (25) నెల రోజుల క్రితం పురుగుల మందు తాగి హాస్పటల్లో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గత మూడేళ్ల క్రితం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్ల మల్యాలకు చెందిన శ్రీకాంత్ తో వివాహం జరిగింది. కొంతకాలంగా బాగానే ఉన్నా కుటుంబంలో అనంతరం కుటుంబ కలహాలు మొదలయ్యాయి. దీంతో తీవ్ర స్థాపనకు చెందిన మౌనిక గత నెల 29న గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాది. అనంతరం గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసున్నామని పోలీసులు తెలిపారు.

## సామల హరికృష్ణకు ఆర్థిక సాయం అందించిన త్రిషమ్మ

అందోలు (ప్రజా జ్యోతి): ఆపదలో ఉన్నవారికి త్రిషమ్మ అండగా నిలుస్తున్నారు. రాజనర్సింహా ఫౌండేషన్ ద్వారా సాయం అందజేస్తూ కష్టాల్లో ఉన్న వారికి తోడుగా నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్నారు. ఇటీవల కాదులూర్ గ్రామానికి చెందిన సామల హరికృష్ణ యాక్సిడెంట్ కి గురి అవడంతో హైదరాబాద్ లోని వెల్ నాక్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. తన అనుచరుల ద్వారా విషయం తెలుసుకున్న త్రిషమ్మ రాజనరసింహా ఫౌండేషన్ ద్వారా యాభైవేల ఆర్థిక సాయం అందించింది. ఈ సందర్భంగా త్రిషమ్మ హరికృష్ణ కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి ధైర్యంగా ఉండాలని, తాను ఎల్లవేళలా అండగా ఉంటానని చెప్పారు. ఆపదలో ఉన్న ఆ కుటుంబ సభ్యులు త్రిషమ్మ బరోసా కొండంత అండగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకోటి లక్ష్మీనారాయణ, టేక్మాల్ అంజయ్య, కాంగ్రెస్ యువ నాయకులు బక్క సిద్ధులు పాల్గొన్నారు.

# నీటితో కుంటను తలపిస్తున్న వైనం



నంగునూరు( ప్రజా జ్యోతి): జాతీయ రహదారుల నిర్వహణ శాఖ, రాష్ట్ర రహదారులు, భవనాల శాఖల మధ్య సమన్వయం ప్రయాణీకుల పాలిట శాపంగా మారింది. దీంతో సిద్దిపేట హనుమకొండ జాతీయ రహదారి నుంచి ముంద్రాయి వద్ద రహదారులు, భవనాల శాఖ రహదారి వైపు వెళ్ళే ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివరాలలోకి వెళితే... సిద్దిపేట హనుమకొండ జాతీయ రహదారి రోడ్డు విస్తరణ పనులు సాగుతున్నాయి. నంగునూరు మండల భాగంగా నంగునూరు మండలం ముంద్రాయి గ్రామ ప్రధాన చౌరస్తా వద్ద విస్తరణ పనులు పూర్తయ్యాయి. సిద్దిపేట హనుమకొండ జాతీయ రహదారి పై ముంద్రాయి చౌరస్తా నుంచి అటు ముంద్రాయి గ్రామంలోకి, ఇటు వెంకటాపూర్, నర్మెట, అంక్షాపూర్, నాగరాజు పల్లి, జాలపల్లి మీదుగా దూల్మిట్టకు, మరో వైపు కొనాయిపల్లి, వెల్కటూర్ వైపు వెళ్ళే రహదారులు ఉంటాయి. విస్తరణలో భాగంగా జాతీయ రహదారిని తవ్వడంతో ఈ రహదారులతో కలిసే చోట గుంతలు ఏర్పడ్డాయి. ఈ గుంతలను తొలగించక పోవడంతో ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు రోడ్డుపై వర్షపు నీరు నిలుస్తోంది. గుంత నిండా నీరు నిలవడంతో కుంటను తలపిస్తోంది. ఇక్కడి నుండి ధూళిమిట్ట మండల కేంద్రం తోపాటు జాలపల్లి, ఖాత,నాగరాజు పల్లి, అంక్షాపూర్, ఖానాపూర్, మైసంపల్లి, నర్మెట్ట,అప్పలాయ చెరువు, తిమ్మాయపల్లి, వెంకటాపూర్ తదితర గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు వారి వాహనాలతో చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇరు వైపుల రహదారులు ఎత్తు పల్లాలతో ఉండడం దీనికి తోడు వర్షం పడుతున్న సమయంలో బండ్లు జారడంతో పడిపోతున్నారు. అయినప్పటికీ అధికార యంత్రాంగం పట్టింపు లేకుండా వ్యవహరిస్తోంది. వర్షాకాలం ప్రారంభంలోనే రోడ్డు పరిస్థితి ఇలా ఉంటే రాబోయే రోజుల్లో వర్షాలు ఎక్కువై మరింత అవస్థలు పడాల్సి వస్తుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఇరు శాఖల ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.ఈ విషయమై రహదారులు, భవనాల శాఖ, ఏఈ తో పాటు జాతీయ రహదారుల నిర్వహణ ఏఈ వివరణ కోరగా ముంద్రాయి వద్ద గుంతల మాయమైన రహదారి తమ శాఖల పరిధిలోకి రాదని పేర్కొనడం విశేషం. జాతీయ రహదారుల నిర్వహణ శాఖ వారే మరమ్మతు పనులు చేయాలని రాష్ట్ర రహదారులు భవనాల శాఖ అధికారులు, రాష్ట్ర రహదారులు భవనాల శాఖ వారే చేయాలని జాతీయ రహదారుల నిర్వహణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. మొత్తం మీద రెండు శాఖల అధికారుల వైఖరి ప్రయాణీకుల పాలిట శాపంగా మారింది

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం



సిద్దిపేట( ప్రజా జ్యోతి ): సిద్దిపేట నియోజకవర్గం అర్బన్ మండలం నుండి నారాయణ రావు మండలం నుండి 200 మంది బి ఆర్ ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకొన్నారు,. ఈ రోజు వారికి సిద్దిపేట నియోజకవర్గ క్యాంపు కార్యాలయం లో నియోజకవర్గ ఇంచార్జి హరి కృష్ణ సాధారంగా ఆహ్వానిస్తూ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా లు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా పూజల హరికృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చెపుడుతున్న సంక్షేమ పథకాలు చూసి, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న గ్రామాల లో చేస్తున్న అభివృద్ధి చూసి రేవంత్ అన్న ప్రభుత్వం చేస్తున్న ప్రజా పాలన ను ఆకర్షతులయి కాంగ్రెస్ పార్టీ లోకి అధిక సంఖ్య లో చేరుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల ల లోకి తీసుక పోవాలని అర్హులకు సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలనీ కోరారు, ఈ కార్యక్రమం లో నారాయణ రావు పేట మండలం గోపుల పూర్ గ్రామం నుండి 50 మంది బి ఆర్ ఎస్ కార్యకర్తలు డీసీసీ ఉపాధ్యక్షులు మంద పాండు, బాబీష్, గ్రామ అధ్యక్షులు దేవయ్య ఆధ్వర్యంలో చేరారు, అలాగే అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామం నుండి బొగ్గులోని బండ నుండి 150 మంది బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీ లోకి మిట్టపల్లి గ్రామ అధ్యక్షులు బత్తిని నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో చేరారు. చేరిన వారిలో గోపుల పూర్ గ్రామం నుండి సిలాపురం అంజయ్య సిలాపురం శీను రెబ్బల దేవయ్య నరేందర్ శీను పరస దేవయ్య మల్లయ్య ఎలుక పల్లి జైపాల్ ఎల్లయ్య సుప్పరి సుధాకర్ బోయిని రాజు యాట యాదయ్య బచ్చపల్లి రాములు జనగాం అంజనేయులు ధరణి రాజు మల్లేశం పర్వతం రమేష్ చిన్న రమేష్ ఏదుల నరేష్ యాదయ్య అరవింద్ కార్తీక్ నవీన్ మిట్టపల్లి గ్రామం నుండి రాకేష్, అఖిల్ శ్రీధర్, భాస్కర్ అనీల్ పాల్గొన్నారు

## రోడ్డుపైనే వరి కుప్పలు ప్రయాణికులకు తప్పని తిప్పలు

అందోలు, (ప్రజా జ్యోతి): అకాల వర్షాల కారణం చేత చేతికి వచ్చిన పంట అమ్ముడుపోక రోడ్డుపైనే వరి కుప్పలు తెప్పలుగా మాలుగుతూ ఉన్నాయి. నెలలు గడుస్తున్నా రోడ్డుపై ఆరబోసిన వరిదాన్యం కుప్పలు అలాగే ఉండడంతో వాహన చోధకులు ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డు పైన ఉన్న వరికుప్పల వల్ల ప్రయాణికులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు ధాన్యాన్ని తరలించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. తడిచిన ధాన్యాన్ని యధావిధిగా కొనాలనే ప్రభుత్వ ఆదేశాలను సైతం లెక్కచేయడం లేదు. తడిసిన ధాన్యం విషయంలో రైతుల నుండి అధిక మొత్తంలో తరుగు తీస్తూ నిలువు దోపిడీ చేస్తున్నారు. అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని రైతులు పండించిన పంటను త్వరిత గతిన సేకరించి మిల్లులకు తరలించాల్సిన అధికార యంత్రాంగం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తూ ధాన్యం తరలించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం, మిల్లర్ల నిలువు దోపిడీ తో రైతులు నిండా మునుగుతున్నారు. వర్షాకాలం దగ్గర పడినా రైతులు పండించిన ధాన్యం రోడ్డుపైనే మాలుగుతూ ఉంది. ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ.. తడిసిన ధాన్యం అమ్ముడుపోక రోడ్డుపైనే కుప్పలుగా పోసిన ధాన్యం దగ్గర రైతులు పడిగాపులు కాస్తున్నారు. చేసిన కష్టం నీటి పాలవుతుంటే తడిసిన ధాన్యం అమ్ముడుపోక రోడ్డుపైన ఆరబెట్టిన కుప్పల వద్ద రైతులు నిట్టురుస్తూ తమగోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియక బోరున విలపిస్తున్నారు.



స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రివర్యులు నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించినటీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బు ల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి

**కుత్బుల్లాపూర్ మే 28(ప్రజా జ్యోతి):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 డివిజన్ గాజులరామారంలో గల ఉషా ముల్లపూడి హాస్పిటల్ దగ్గర మహేష్ బాబు ఏర్పాటు చేసిన నందమూరి తారక రామారావు జయంతి కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. అదేవిధంగా జయంతి సందర్భంగా ఏవి రావు ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ భీమ్ రెడ్డి సహకారంతో ఉచిత మెడికల్ క్యాంప్ మరియు పేద పిల్లలకి బుక్స్, పెన్స్ పంపిణీ చేయడం జరిగినదిం

# తెలుగు జాతిని, గుర్తింపుని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు

**కూకట్ పల్లి, మే 28 (ప్రజా జ్యోతి) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102 వ జయంతి సందర్భంగా టిడిపి నాయకులు అట్లూరి దీపక్ చౌదరి, కొల్లూరి శ్రీనివాసరావు ఆహ్వానం మేరకు కెపిహెచ్బి కాలనీ జేఎన్టీయూ దగ్గర గల నందమూరి తారక రామారావు విగ్రహానికి కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్యయ అతిథిగా హాజరై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ తారక రామారావు కళారంగాలకు, బడుగు, బలహీన వర్గాలకు జీవితాంతం సేవ చేశారని, తెలుగు జాతిని తెలుగువారి గుర్తింపుని ప్రపంచానికి చాటి చూపించి తెలుగువారి గౌరవాన్ని కాపాడారని ఇటువంటి పేదల పెన్నిధి మళ్లీ మనలో పుట్టాలని కోరుకుంటూ రామారావు ఆదర్శాలను ప్రతి ఒక్కరు పాటించుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, పులగం సుబ్బు, బలిజేపల్లి శంకర్రావు, టిడిపి నాయకులు అయినంపూడి శివన్నారాయణ, ప్రవీణ్, రవి, కిషోర్, బాబు, టిడిపి నాయకులు ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.



# రాజకీయ నాయకుడిగా తెలుగు ప్రజలకు ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయం

**కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**



**కూకట్ పల్లి, మే 28 (ప్రజా జ్యోతి) :** విశ్వవిఖ్యాత నటసార్వభౌమ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారకరామారావు తెలుగుజాతి వెలుగు బావుట, తెలుగుజాతి కీర్తి పతాక అని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ 102 జయంతి వేడుకలు బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గంలో ఆయన అభిమానులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెపిహెచ్బి కాలనీ వసంతనగర్ లోని బస్ స్టాప్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి బండి రమేష్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. నటుడిగా కళారంగానికి, రాజకీయ నాయ కుడిగా తెలుగు ప్రజలకు ఆయన సేవలు చిరస్మరణీ యమన్నారు. ముఖ్యమంత్రిగా పాలనలో ఆయన చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు దేశంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయఅన్నారు. మహిళలకు తొలిసారిగా ఆస్తిలో హక్కును కల్పించిన ఘనత ఎన్టీఆర్‌దే అన్నారు. ఆయన పేరులోనే వైబ్రేషన్ ఉందన్నారు. ఎన్టీఆర్ క్రమశిక్షణ పట్టుదల దీక్షతో ఎదిగి తెలుగు ప్రజలందరికీ ఆరాధ్య దైవంగా మారారని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారికి ఓ గుర్తింపును గౌరవాన్ని సాధించిపెట్టిన ఆయన జీవితం ధన్యం అన్నారు. నేటి యువతకు ఎన్టీఆర్ జీవితం ఒక గ్రంథంలా ఉపయోగపడుతుందన్నారు. ఎన్టీఆర్ కుల మత ప్రాంతీయ తత్వాలకు అతీతంగా ఎదిగిన నాయకుడు అన్నారు. ఈ కార్యక్రమంలో గాలి బాలాజీ, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ప్రవీణ్ కుమార్, దినేష్ కుమార్, శివ కుమార్ గౌడ్, ఫన్నీ, అప్పారావు, ఎస్ మధు, శ్రీనివాస్ బాబు, కే సత్యనారాయణ, భాను, లక్ష్మీనారాయణ, యుగేందర్, శ్రీను, శ్రీనివాసరావు, సాయిబాబా చౌదరి, శివ చౌదరి ,రమణ, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ఏకైక వ్యక్తి నందమూరి తారక రామారావు

**శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**



**కూకట్ పల్లి, మే 28 (ప్రజా జ్యోతి) :** రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ఏకైక వ్యక్తి నందమూరి తారక రామారావు అని శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. ఎన్టీఆర్ అభిమానులు సంఘం వారు ఏర్పాటు చేసిన పద్మశ్రీ ఎన్టీఆర్ రామారావు102 జయంతి వేడుకలు వివేకానంద నగర్ కాలనీ మెయిన్ రోడ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పి ఎస్ సి చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరై ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలతో సత్కరించి, కేకు కట్ చేసి ప్రజలకు సీట్లు, బట్టర్ మిల్క్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ రామారావు తెలుగు రాష్ట్రాల్లో ఎంతో అభివృద్ధి చేసి, మహిళలకు ఎన్నో సౌకర్యాలు కల్పించారని అన్నారు. ప్రజలకు రెండు రూపాయలకు కిలో బియ్యం, కరెంటు, మంచినీటి సౌకర్యాలు, రోడ్ సౌకర్యాలు కల్పించారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దేవినేని ప్రసాద్, రామకృష్ణ వెల్ఫేర్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి, చంద్రకాంత్, సంజీవరెడ్డి, చంద్రశేఖర రావు, శ్రీధర్ రావు, సూర్యనారాయణ, జి ప్రసాద్, సాంబశివరావు, శివరామ ప్రసాద్, ఎన్టీఆర్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భారత్‌లో మొదటి జాతీయ పేపర్ ఎక్స్‌పో




**శేరిలింగంపల్లి, మే28 (ప్రజాజ్యోతి):** భారతదేశంలో మొట్టమొదటి జాతీయ పేపర్ ఎక్స్‌పో హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జూన్ 6 నుంచి 8వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు పాపైరస్ ఎక్స్‌పో ఎల్ఎల్‌పీ సీఈఓ నిర్మల్ కుహాద్ తెలిపారు. ఈ వివరాలు తెలిపేందుకు బేగంపేటలోని ది ప్లాజాలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల్ కుహాద్ మాట్లాడుతూ.. మేము స్థాపించిన పేపర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొదటి ఎక్స్‌పో ఇదన్నారు. దేశవ్యాప్తంగా కాగిత వినియోగాన్ని ప్రోత్సహించడం,అభివృద్ధి చేయడం లక్ష్యమన్నారు. ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో భారత్ ఒకటన్నారు. అయినా, కాగిత వినియోగం పరిమితంగానే ఉందన్నారు. ఆ పరిస్థితిని మార్చే లక్ష్యంతో ముందుకు వెళు తున్నామన్నారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ ఎక్స్‌పోలో పేపర్ పరిశ్రమలోని అన్ని విభాగాలు పాల్గొంటాయన్నారు. ఇది దేశంలో అతి పెద్ద, సమగ్ర పేపర్ పరిశ్రమ సమావేశంగా నిలవనుందని చెప్పారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా సతియా మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అజయ్ సతియా, ఎమామీ పేపర్ మిల్స్ సీఎంఓ సౌమ్యాజిత్ ముఖర్జీ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్ (ఐఐపీ) డిప్యూటీ డైరెక్టర్ నటరాజ్, ఎఫ్టీసీసీఐ అధ్యక్షుడు డాక్టర్ సురేష్ కుమార్ సింఘాల్, ప్రాంప్ట్ ప్యాకేజింగ్ సోహన్‌లాల్ దయామా, త్రీ పేపర్ బోర్డ్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రుషభ్ షా, జానీ సేల్స్ డైరెక్టర్ అబైలి జానీ తదితరులు విచ్చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఎక్స్‌పోకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్ (ఐఐపీ), ఇండియన్ పల్ప్ అండ్ పేపర్ టెక్నికల్ అసోసియేషన్ (ఐపీపీటీఏ), ఫెడరేషన్ ఆఫ్ పేపర్ ట్రేడర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (ఎఫ్పీటీఏ) తదితర సంఘాల మద్దతు ఉందన్నారు. భారత ప్రభుత్వ ఎంఎస్‌ఎంఈ మంత్రిత్వ శాఖ మద్దతుతో నిర్వహిస్తున్న ఈ ప్రదర్శన ఈ రంగంలోని చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు బలాన్ని ఇవ్వనుందని చెప్పారు. ఈ సందర్భంగా పాపైరస్ ఎక్స్‌పో ఎల్ఎల్‌పీ సీఓఓ దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఎక్స్‌పోలో భాగంగా పేపర్ పరిశ్రమకు చెందిన నిపుణులతో సెమినార్లు నిర్వహించనున్నామని చెప్పారు.



# జైహింద్ సభ విజయవంతం చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు

**కూకట్ పల్లి, మే 28 (ప్రజా జ్యోతి) :** నేడు జరగబోయే జైహింద్ సభ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో మేడ్చల్‌లోని కెజెఆర్ కన్వెన్షన్ హాల్‌లో జిల్లాకు చెందిన ముఖ్య నాయకులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అవసరమైన ఏర్పాట్లపై చర్చించారు. ఈ సమావేశంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సోషల్ ఎకనామికల్ సర్వే

- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు

**శేరిలింగంపల్లి,మే 28 (ప్రజాజ్యోతి):** గత ప్రభుత్వాలు. పేదలను మరిచిపోయి. గద్దె దిగినారు. ఈ ప్రభుత్వమైనా పేదవారికి. సొంతింటి కలలు నెరవేర్చాలని. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు అన్నారు. బుధవారం శేరిలింగంపల్లి తాసిల్దార్ కి. కలిసి వినతి పత్రం ఇచ్చి శేర్లింగంపల్లిలో ఇల్లు లేని వారు వెనుకబడినటువంటి వారిని సోషల్ ఎకనామికల్ సర్వే చేసి గుర్తించాలని.అర్హులైన వారికి ఇంటి స్థలాలు మంజూరు చేయాలని. లేనిపక్షంలో అన్యాక్రాంతమైపోతున్న ప్రభుత్వ భూములు గుర్తించి. సిపిఐ పార్టీగా మేమే పేదవారికి గుడిసెలు వేసి 60 గజాల చొప్పున పంచుతాం.తెలంగాణ సాయుధ పోరాటం చేసి వేల ఎకరాల భూములను పేదలకు పంచిన ఘనత సిపిఐ పార్టీ కమ్యూనిస్టుది అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.సానుకూలంగా స్పందించి కలెక్టర్ కి తెలిపి సోషల్ ఎకనామికల్ సర్వే చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ రామకృష్ణ శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్యదర్శి, కే చందు యాదవ్,రంగారెడ్డి జిల్లా సిపిఐ పార్టీ సభ్యులు,తుపాకుల రాములు. ఏఐటీయూసీ మండల అధ్యక్షులు బి నారాయణ, రఘు, చంద్రమ్మ. బంగారి ,తదితరులు పాల్గొన్నారు.



# చాలాకాలంగా వ్యాపారాలు చేసుకుంటున్న వీధి వ్యాపారులను ఆదుకోవాలి

**కూకట్ పల్లి, మే 28 (ప్రజా జ్యోతి) :** మూసాపేట్ కూడలి నుంచి ఆంజనేయ నగర్ వెళ్లే దారిలో రోడ్డు విస్తరణలో భాగంగా కొన్ని రోజుల క్రితం జీహెచ్ఎంసీ అధికారులు తొలగించిన దుకాణదారులకు న్యాయం చేయాలని భారతీయ జనతా పార్టీ కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు కోరారు. బుధవారం బాలాజీ నగర్ 115 డివిజన్ అధ్యక్షుడు వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మూసా పేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ తో కలిసి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ గత 30 ఏండ్ల క్రితం నుంచి రోడ్డు పక్కనే 8 మంది దుకాణదారులు ఇక్కడ వ్యాపారం నిర్వహిస్తున్నారని, ఈ దుకాణాలను నాడు బండారు దత్తాత్రేయ ఎంపీగా, ఎమ్మెల్యే పీజేఆర్ హయాంలో ఎంపీ, ఎమ్మెల్యేల నిధులతో దుకాణ సముదాయాలను నిర్మించడం జరిగిందని అన్నారు. ఎంతో కాలంగా వ్యాపారం చేసుకుంటు జీవిస్తున్న వారిని జీహెచ్ఎంసీ అధికారులు ఎటువంటి సమాచారం లేకుండా, నోటీసులు ఇవ్వకుండానే తొలగించి ఆస్తి నష్టం చేశారని అన్నారు. రోడ్డు విస్తరణ తరువాత మిగులుతున్న రోడ్డు పక్కనే ఉన్న 20 ఫీట్ల స్థలాన్ని బాధిత దుకాణదారులకు కేటాయించి న్యాయం చేయాలని కోరారు.అనంతరం కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ మాట్లాడుతూ ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఏండ్ల



నుండి వ్యాపారం చేస్తూ కుటుంబాలను పోషించు కుంటున్న వీధి వ్యాపారుల దుకాణాలను తొలగించిడం అన్యాయమని, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. అదేవిధంగా ఆంజనేయ నగర్ కాలనీలోగల ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా కాలనీవాసులకు ఉపయోగపడేలా పార్కును ఏర్పాటు చేయాలని జోనల్ కమిషనర్ ను కోరగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, బిజెపి నాయకులు వినోద్, మల్లేష్, సైలేష్, నర్సింగ్, కృష్ణ, సోమశేఖర్, భగవంత్, గోపి, రాము, సత్యనారాయణ, కిషోర్, సూరిబాబు, ప్రేమ్, సంతోష్, జగదీష్, ప్రశాంత్, శ్రావణ్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా కమిషనర్ రంగనాథన్ ఆకస్మిత తనిఖీ

- లింగంపల్లి రైల్వే బ్రిడ్జి శాశ్వత పరిష్కార దిశగా చర్యలు
- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,మే 28 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా యుద్ధప్రతిపాదకన చేపడుతున్న బాక్స్ కల్వర్ట్ వరద నీటి కాల్వ నిర్మాణం పనులలో భాగంగా హైడ్రా కమీషనర్ రంగనాథ్ ఆకస్మిత తనిఖీలో భాగంగా జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు డీఈ ఆనంద్, ఏఈ భాస్కర్ తో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కల్వర్ట్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. లింగంపల్లి అండర్ బ్రిడ్జి వరద నీటితో నిండి పోవడం వలన పరిసర ప్రాంత వాహనదారులకు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఎమ్మెల్యే గాంధీ చొరవతో అండర్ బ్రిడ్జి నుండి వరద నీటి కాల్వ, బాక్స్ కల్వర్ట్ నిర్మాణం పనులు చేపడుతున్నామన్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువవచ్చి ముంపు సమస్య పునరావృతం కాకుండా చర్యలు చేపడుతున్నామన్నారు.అనంతరం గోపీచెరువులో ఉన్న మురికి నీటిని తొలగించమని సంబంధిత అధికారులను ఆదేశించారు.తద్వారా డ్రైనేజీ నీరు చెరువులో నిలవకుండా ఉంటుందని, డ్రైనేజీ నీటి వల్ల చెరువులో గుర్రపుడెక్క పేరుకుపోయిందని దోమలబారి నుండి ఉపశమనవుతుందని సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుందని హైడ్రా కమీషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకెళ్లారు అందుకు రంగనాథ్ శానుకూలంగా స్పందిస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హైడ్రా సంబంధిత అధికారులు, సందయ్య నగర్ అధ్యక్షులు బస్వరాజ్, గోపీనగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్,నటరాజ్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కల్హేర్ మండల కేంద్రంలో జీలుగు. విత్తనాలు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

**ప్రజా జ్యోతి:** సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండలంలో బుధవారం రోజు విత్తనాల 30 కిలోల బ్యాగును 50 శాతం రాయితీతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించడం జరుగుతుంది. కావున ప్రభుత్వం అందిస్తున్న రాయితీని ప్రతి ఒక్క రైతు అందిపుచ్చుకోవాలని రైతు నాయకుడు మల్లొడ్డి తుకారం తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్హేర్. ఏ. ఓ.శాంత.మరియు కృష్ణాపూర్ క్లస్టర్ల ఏవోలు తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు. వీరిశెట్టి గైని దేవదాస్. గోపాల్ బాల్ రెడ్డి. పి.వెంకట్ రెడ్డి. సాయి గౌడ్ గంగారం. గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు



# పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కృషికి ఫలితం

- శేరిలింగంపల్లి నియోజకవర్గం కు 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు.
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,మే 28 (ప్రజాజ్యోతి):** రూ.200కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో పేద, మధ్య తరగతి విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటులో భాగంగా మన శేరిలింగంపల్లి నియోజకవర్గానికి అవకాశం లభించింది. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి అడగగానే రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకొరకు బడ్జెట్ కేటాయించినందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నా తరపున నియోజకవర్గ ప్రజానీకం తరపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... శేరిలింగంపల్లి నియోజకవర్గానికి రూ. 200 కోట్ల నిధులతో ఆధునిక సదుపాయాలుతో కూడిన ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చే ని ం ది. శే రి లి ం గ ం ప ల్లి నియోజకవర్గం విద్యారంగ అభివృద్ధిలో ఇది ఒక కీలక మైలురాయి. పిల్లలు ఇక మెట్రో స్థాయి వసతులతో కూడిన పాఠశాలలో చదివే అవకాశాన్ని పొందనున్నారు.ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి, ముఖ్యంగా మా నియోజకవర్గానికి రావడం గర్వంగా ఉంది.ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరులో కీలకపాత్ర పోషించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాష్ట్ర ప్రభుత్వానికి మా శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలతరుపున, నా తరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము,అని ఈ పాఠశాల ద్వారా పేద, మధ్యతరగతి విద్యార్థులు సైతం నాణ్యమైన విద్యను పొందుతారని,ఇది నియోజకవర్గ భవిష్యత్తు తరాల విద్యాభివృద్ధికి బలమైన పునాది కానుందని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.

# ప్రధానమంత్రి గౌరవ నరేంద్ర మోడీ గారు మాన్‌కి బాత్ లో జిల్లా మహిళలను స్కై వారియర్స్ గా గుర్తించడం చాలా ప్రోత్సాహకంగా ఉంది

- డ్రోన్ శిక్షణతో ఉపాధి మార్గాలు.. సంగారెడ్డి జిల్లా మహిళలు స్కై వారియర్స్‌గా ఎదుగుతున్నారు
- మహిళా శక్తికి ప్రధాని గుర్తింపు...మాన్ కీ బాత్‌'లో సంగారెడ్డి మహిళల ప్రస్తావన
- డ్రోన్ శిక్షణతో 20 వేల వరకు ఆదాయం పొందే అవకాశస్కై వారియర్స్‌గా వెలుగొందుతున్న సంగారెడ్డి మహిళలు
- ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ఫలితం.. జిల్లాలో 52 మంది స్కై వారియర్స్ : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు


**సంగారెడ్డి , మే 28 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, ఇందిరా మహిళా శక్తి అధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ జిల్లా మహిళలను ప్రధానమంత్రి గౌరవ నరేంద్ర మోడీ గారు మాన్ కీ బాత్ కార్యక్రమం లో జిల్లా మహిళలను స్కై వారియర్స్ గుర్తించడం చాలా ప్రోత్సాహంగా ఉందన్నారు. ప్రధానమంత్రి గారి ఉపన్యాసంలో సంగారెడ్డి జిల్లా మహిళల గురించి స్కై వారియర్ గా అభివర్ణించడం చాలా గొప్ప విషయం అన్నారు. జిల్లాలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా 33 మంది మహిళలు డ్రైవింగ్ శిక్షణకు దరఖాస్తు చేసుకోగా అందులో 28 మంది మహిళలు డ్రైవింగ్ శిక్షణకు అర్హత సాధించారన్నారు. అర్హత సాధించిన డ్రైవింగ్ మహిళలకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం ఎయిర్ పోర్టుల్లో, కంపెనీలలో, సర్వీస్ టాక్సీ లలో, ప్రైవేట్ సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించాలని గ్రామీణ మహిళ అభివృద్ధి సంస్థను ఆదేశించారు. మహిళా సమాఖ్య సభ్యులు విద్యార్థులకు పాఠశాల తెరవక ముందే ఏకరూప దుస్తుల అందించాలని, ఏకరూప దుస్తుల కోసం క్లాత్ రెడీగా ఉందన్నారు. నమో దీదీ డ్రోన్ పథకం ద్వారా డ్రోన్ ట్రైనింగ్ పూర్తిచేసిన 52 మందినీ స్కై వారియర్స్ గుర్తించబడి అనేక ఉపాధి




అవకాశాలు పొందుతున్నారన్నారు. డ్రోన్ శిక్షణ పొందిన మహిళలకు మహిళ గ్రూపుల్లో సబ్సిడీ పైన డ్రోన్ అందించే అవకాశం కల్పించాలని అధికారులను ఆదేశించారు. డ్రోన్ శిక్షణ పొందిన మహిళలు ఎకరానికి 500 రూపాయలు పొందుతున్నారని, ఒక ఎకరం మందులు పిచికారి చేయడానికి అత్యల్పంగా పది నిమిషాల సమయం మాత్రమే పడుతుందని, డ్రోన్ ద్వారా మందులు పిచికారి చేయడంతో సమయము ,డబ్బు, నీరు ,ఆదా అవుతాయని, డ్రోన్ శిక్షణ పొందిన మహిళలకు నెలకు దాదాపు పదివేల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, పిడి,డి ఆర్ డి ఏ జ్యోతి, అదనపు డి ఆర్ డి ఏ జంగారెడ్డి, అధికారులు, డి ఆర్‌డిఏ సిబ్బంది, ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళలు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు..!

**నందిగామ,మే 28 (ప్రజాజ్యోతి):** అర్హులైన నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను అందిస్తుందని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం నందిగామ మండలం చాకలిదానిగుట్ట రంగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే శంకర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగ నరసింహా, మాజీ ఎంపిటిసి కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ రమేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు నవపేట్ రవీందర్ గౌడ్, నాగేందర్, జంగయ్య, కేశవులు, మల్లేష్, రాజశేఖర్, మైపాల్, మాజీ సర్పంచ్ రాజు నాయక్, శ్రీను నాయక్, గబ్బూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# ఎన్టీఆర్ జయంతి వేడుకలో పాల్గొన్న రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి,మే 28 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హైదర్ నగర్ ఎన్టీఆర్ సర్కిల్, భాగ్యనగర్, ఎల్లమ్మబండ, పలు కాలనీలలో శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పీఏసీ చైర్మెన్ అరేకపూడి గాంధీ తో, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, అల్విన్ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ తో కలిసి స్వర్గీయ నందమూరి తారక రామారావు జన్మదిన వేడుకల్లో పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన మహోన్నత నేత అని అన్నారు.తన నటనతో ప్రత్యేక గుర్తింపు సాధించుకుని,ఎన్నో వైవిధ్యమైన పాత్రలు పోషించి,విలక్షణ నటుడిగా,రాజకీయ నాయకుడిగా,ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన ఎన్టీఆర్ అన్నిరంగాల్లో తనదైన ముద్ర వేశారని కొనియాడారు.ఈ వేడుకల్లో శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్,పవన్ కుమార్, పురం విష్ణువర్ధన్ రెడ్డి, తదితర డివిజన్ల సీనియర్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియాలో రీసెర్చ్ మరియు డెవలప్ మెంట్ ను విస్తరిస్తున్న పయనీర్

**జూబ్లీహిల్స్,మే28(ప్రజాజ్యోతి) :** ఆటోమోటివ్ ఎలక్ట్రానిక్స్ అండ్ మొబిలిటీ సొల్యూషన్స్ లో గ్లోబల్ లీడర్ అయిన పయనీర్ కార్పొరేషన్ అనుబంధ సంస్థ పయనీర్ ఇండియా తన కొత్త రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ కేంద్రాన్ని ఇండియాలో ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వార్తు మాట్లాడుతూ ఈ కొత్త సదుపాయం దాని ఆవిష్కరణ సామర్థ్యాలను విస్తరించడానికి మరియు దాని ప్రపంచ ఉత్పత్తి అభివృద్ధి ప్రతిష్టను బలోపేతం చేయడానికి పయనీర్ యొక్క వ్యూహాత్మక దృష్టిని బలోపేతం చేస్తుందన్నారు. అభివృద్ధి చెందుతున్న మరియు పట్టణ మార్కెట్ లలో స్మార్ట్, సురక్షితమైన మరియు సరసమైన మొబిలిటీ కోసం పెరుగుతున్న డిమాండ్ను పరిష్కరించే ఆటోమోటివ్ మరియు మొబిలిటీ టెక్నాలజీల యొక్క సమగ్ర శ్రేణిలో సృజనాత్మకతను ప్రోత్సహించడానికి బెంగళూరు ఆర్ అండ్ డి సెంటర్ రూపొందించబడిందన్నారు. ఈ కేంద్రం పయనీర్ యొక్క గ్లోబల్ నెట్‌వర్క్ తో మరియు ఇంజనీరింగ్ సెంటర్లతో కలిసి పనిచేస్తుందన్నారు.



## జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని కలిసిన రాగం నాగేందర్ యాదవ్




**శేరిలింగంపల్లి,మే 28 (ప్రజాజ్యోతి):** జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని జిహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నా శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. శేరిలింగంపల్లి డివిజన్ లోని వెజిటేబుల్ మార్కెట్ అభివృద్ధి, అలాగే డివిజన్ లోని పలు అభివృద్ధి పనులను కోరుతూ వినతిపత్రం అందజేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.అందుకు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సానుకూలంగా స్పందిస్తూ అభివృద్ధి పనులకు సాయిశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్ పాల్గొన్నారు.

## అక్రమాలకు పాల్పడుతున్న శ్రీదేవి ఇంజనీరింగ్ కళాశాల పైన చర్యలు తీసుకోవాలి



**మొయినాబాద్ మే 28 (ప్రజా జ్యోతి ):** వట్టినాగులపల్లి లో ఉన్నటువంటి శ్రీదేవి ఇంజనీరింగ్ కళాశాల అక్రమాలకి పాల్పడుతూ విద్యార్థులని మరియు తల్లిదండ్రులని కళాశాల యాజమాన్యం మోసం చేస్తుంది. ఉన్న కళాశాల ఫీజు కంటే ఎక్స్ట్రా ఫీజుల పేర్లతోటి విద్యార్థుల దగ్గర నుంచి వేలాది రూపాయలు వసూలు చేస్తున్న కళాశాల యాజమాన్యం. అధికారికంగా అడ్మిషన్ ప్రక్రియ మొదలవకముందే కళాశాల యాజమాన్యం లక్షల రూపాయలు తల్లిదండ్రుల దగ్గర నుంచి తీసుకుంటూ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు. కళాశాలలో సరైన సదుపాయాలు మరియు సరైన ఫ్యాకల్టీ లేకపోయినప్పటికీ ఇన్స్పెక్షన్ లో డమ్మీ ఫ్యాకల్టీని ఆ ఒక్క రోజు వరకు తీసుకొని వచ్చి ఇన్స్పెక్షన్ లో చూపించుకొని యూనివర్సిటీ అధికారులను మోసం చేస్తుంది. తప్పుడు ప్లేస్మెంట్ సమాచారం తోటి విద్యార్థిని మరియు తల్లిదండ్రులను మోసాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా %చీూఖ×% ఎన్. ఎస్ .యు. ై . రాష్ట్ర నాయకులు దేవరాల రాకేష్ జేఎన్టీయూలోని కళాశాలపై తగు చర్యలు తీసుకోవాలని చెప్పి జె ఎన్ టి యు ,రిజిస్ట్రార్ కి ఫిర్యాదు చేయడం జరిగింది.

## కలివి వనం చిత్ర పోస్టర్ లాంచ్ చేసిన కేటీఆర్,

**షాబాద్: మే 27 ప్రజా జ్యోతి:** కలివివనం చిత్రం పోస్టర్ లాంచ్ ను బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవిష్కరించారు.ఏఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై పోలీస్ మల్లికార్జున్ రెడ్డి,కోలన్ విష్ణువర్ధన్ రెడ్డి నిర్మాతలుగా రాజ్ నరేంద్ర రచన దర్శకత్వంలో పూర్తి తెలంగాణ పల్లెటూరి బ్యాక్ డ్రాప్ లో చిత్రీకరించిన సినిమా కలివి వనం.మంగళ వారం నగరంలో షాబాద్ మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో కలివివనం పోస్టర్ లాంచ్ ను బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ చిత్రానికి జియల్ బాబు సినిమాటోగ్రాఫర్ చేయగా మదీన్ ఎస్.కె సంగీతం ఎడిటర్ చంద్రమౌళి మాటలు కోటగల్లి కిషోర్ అందించారు.నటి నటులుగా రఘుబాబు,సమ్మెట గాంధీ, విజయలక్ష్మి,బిత్తిరి సత్తి,బలగం సత్యనారాయణ,మహేంద్ర నాథ్, సతీష్ శ్రీ చరణ్,అశోక్ తదితరులు ఈ చిత్రంలో కీలకపాత్రలు పోషించగా హీరోయిన్ గా నాగదుర్గ ఈ చిత్రం ద్వారా తోలి పరిచయం కానున్నారు. కాసర్ల శ్యామ్, తిరుపతి మాట్ల,కమల్ ఇస్లావత్ ఈ చిత్రానికి పాటలు అందించారు.ఈ చిత్రం వనములను సంరక్షించుకునే నేపథ్యంలో తెలంగాణలోని జగిత్యాల జిల్లాలోని గుట్రాజుపల్లి , సారంగాపూర్ అడవి, మల్లంపేట, జగిత్యాల పలుచోట్ల చిత్రీకరించడం జరిగింది.

# డ్రగ్స్ రహిత సమాజాం నిర్మాణంలో ఉపాధ్యాయులది కీలక బాధ్యత

**రాజేంద్రనగర్, మే 28 (ప్రజా జ్యోతి):** డ్రగ్స్ రహిత సమాజాం నిర్మాణంలో ఉపాధ్యాయులది కీలక బాధ్యత అని రంగారెడ్డి జిల్లా డీఈవో సుశీంధర్ రావు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో విధులు నిర్వహిస్తున్న గణితము ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులకు బుధవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ఎడిఫై పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయులందరికీ ఐదు రోజుల కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరైన రంగారెడ్డి జిల్లా డీఈవో సుశీంద్రరావు. ఈ శిక్షణ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం లక్ష్యం కోసం ప్రస్తుత సమాజంలో విద్యార్థులు డ్రగ్స్ మహమ్మారికి లోను కాకుండా విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం ఉపాధ్యాయులందరికీ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో డ్రగ్స్ వాడకం వల్ల జరుగు అనర్థాలు విద్యార్థులకు తెలియజేయడం విద్యార్థులలో డ్రగ్స్ రహిత సమాజం అంశం పైన అవగాహన కల్పించడం అనే అంశంలో అంశాలతో ఉపాధ్యాయులకు పవర్ పాయింట్ ప్రదర్శన ద్వారా శిక్షణ నిర్వహించడం నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారి సుశీంద్రరావు మాట్లాడుతూ విద్యార్థులకు డ్రగ్స్ రహిత సమాజంపై అవగాహన కల్పించడం ఉపాధ్యాయుల ప్రథమ కర్తవ్యం గా పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచి డ్రగ్స్ వినియోగానికి దూరంగా




ఉంచడానికి పాఠశాల నుండే విద్యార్థులలో అవగాహన కల్పించాలని డ్రగ్స్ వినియోగంపై జరిగే అనార్థాలపై విద్యార్థులకు బేషరత్తుగా తెలిసే విధంగా చర్యలు చేపట్టాలని ఇది అందరి బాధ్యత అన్నారు. రాబోయే రోజుల్లో డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే బాధ్యత అందరి ఉపాధ్యాయుల పైన ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్, కోర్సు డైరెక్టర్, రిసోర్స్ పర్సన్స్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ సీట్ల భర్తీపై అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకోవాలి

**బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ళ మహేందర్**

**రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ పురుషోత్తం కు వినతిపత్రం అందజేసిన బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్**

**రాజేంద్రనగర్, మే 28 (ప్రజా జ్యోతి) :** ఇంజనీరింగ్ సీట్ల భర్తీపై అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకోవాలని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ళ మహేందర్ డిమాండ్ చేశారు.దరాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలల్లో సీట్ల భర్తీ ప్రక్రియపై అనేక అవకతవకలు చోటు చేసుకుంటున్నాయని ఈ నేపథ్యంలో, విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్ ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ పురుషోత్తం కలిసి వినతి పత్రం అందజేసిన బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్, బీజేవైఎం నాయకులు. ఈ సందర్భంగా తెలంగాణ బీజేపీ యువ మోర్చా అధ్యక్షుడు సెవెళ్ళ మహేందర్ మాట్లాడుతూ డొనేషన్ల పేరిట విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతూ కళాశాలల యాజమాన్యాలు ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నాయని తీవ్రంగా విమర్శించారు. విద్య రంగం వ్యాపారంగా మారిపోతున్న ఈ పరిస్థితిని వెంటనే నియంత్రించాలని, నిర్దిష్ట నిబంధనలతో పాటు ఫీజు నియంత్రణ కమిటీలు కఠినంగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు.దఇంజినీరింగ్ సీట్ల భర్తీలో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆన్లైన్ కౌన్సిలింగ్ ప్రక్రియను మరింత మెరుగుపరచాలని, ఎలాంటి అన్యాయాలు చోటు చేసుకోకుండా



విద్యార్థులకు న్యాయం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన పేర్కొన్నారు.విద్యా వ్యవస్థలో అవినీతిని సహించబోమని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుండే గణేష్, ఉపాధ్యక్షులు అంబటి తరుణ్ రెడ్డి, లడ్డూయాదవ్, కోశాధికారి యోగిరాజ్సింగ్, సెక్రటరీ ప్రవీణ్, అధికారప్రతినిధి శివచంద్రగిరి, ఆఫీస్ సెక్రెటరి కొంపల్లి అరవింద్ కుమార్, గోల్కొండ జిల్లా అధ్యక్షులు నితిన్ నందాకర్ , హైద్రాబాద్ జనరల్ సెక్రటరీ పిట్లం అవినాష్ , స్టేట్ ట్రైనింగ్ సెల్ కన్వీనర్ చిల్కూరి సుధీంద్ర ,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సౌరభ్ ,ఉదయ్ చంద్రశేఖర్ ,అసెంబ్లీ కన్వీనర్ శ్రవణ్ , కార్యకర్తలు సచిన్ , చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

**బాలానగర్, మే 28 (ప్రజా జ్యోతి) :** ప్రతి ఒక్కరికి ఇలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని వినాయక్ నగర్ లో బాలానగర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా డాక్టర్ విజయనిర్మల భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డిని బుధవారం ఆయనను వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగాకలిశారు. ఈ సందర్భంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేద ప్రజల అనారోగ్య సమస్యలతో బాధపడేవారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల వారికి వైద్యసేవలు అందించాలని, ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మందుల కొరత లేకుండా చూడాలని, అదేవిధంగా బీపీ, షుగర్, గర్భిణీ స్త్రీలు, సీజనల్ వ్యాధుల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తగు సూచనలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్టాఫ్ పీహెచ్ఎన్ రాములమ్మ, హెచ్ఎస్. రవి వికుమార్, స్వరూప, రజిత, యామిని, పాపమ్మ ,ఎంపీహెచ్వి రోహిణి తదితరులు పాల్గొన్నారు.





## అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని హరిత యోగా కార్యక్రమం

**మొయినాబాద్ మే 28:( ప్రజా జ్యోతి ):** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని, ప్రముఖ యోగా శిక్షకురాలు యెల్గాని మహేశ్వరి గౌడ్ ఆధ్వర్యంలో "హరిత యోగా" అనే విశిష్ట కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం యోగా, వృక్షార్పణం మరియు శుభ్రత చర్యలను సమన్వయపరిచేలా ఆవిష్కరించబడింది. ఈ కార్యక్రమంలో జీహెచ్‌డీ చిల్కూరు వైద్యాధికారి డా. సమ్యుక్త రాణి, సముద్ర చాకలి ప్రతినిధులు మరియు డ్వాక్రా సంఘాల నాయకులు పద్మ, అనిత, జయ పాల్గొన్నారు. వారు గ్రామస్థుల సహకారంతో వృక్షార్పణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం యోగా శిబిరంతో ప్రారంభమైంది. యోగా శిక్షణను మహేశ్వరి గౌడ్ అందించగా, అనంతరం చెట్ల నాటడం, శుభ్రతా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డా. సమ్యుక్త రాణి మాట్లాడుతూ, "ఆరోగ్యం కేవలం శరీరానికి మాత్రమే కాదు, పరిసరాల పరిశుభ్రతకూ ముడిపడినదే. ఇటువంటి కార్యక్రమాల ద్వారా సమగ్ర అభివృద్ధికి దారితీస్తుంది" అని తెలిపారు. యోగా శిక్షకురాలు మహేశ్వరి గౌడ్ మాట్లాడుతూ, "యోగా అనేది జీవన విధానం. ప్రకృతితో సజీవంగా జీవించాలనే సందేశాన్ని హరిత యోగా ద్వారా చైతన్యం చేస్తున్నాం" అని అన్నారు.హరిత యోగా కార్యక్రమం, ఆరోగ్య పరిరక్షణతో పాటు పర్యావరణ పరిరక్షణకు చైతన్యం కల్పించే లక్ష్యంతో రూపొందించబడినదిగా నిర్వాహకులు తెలిపారు.

## నిరంతరంగా ఉండే విద్యుత్ నిమిషానికి ఒకసారి పోతుంది?



**మొయినాబాద్ మే 28 (ప్రజా జ్యోతి ):** నిరంతరంగా ప్రవహించే విద్యుత్ ఇప్పుడు నిమిషానికి ఒకసారి పోతుంది, దానికి కారణం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే, అని చిన్నపాటి వర్షానికి విద్యుత్ ఆపివేయడం ఎందుకు అని ప్రశ్నిస్తే వర్షం వలన అంతరాయం అని సులువుగా సమాధానం చెప్తున్న విద్యుత్ అధికారులు, మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు డప్పు శ్రీనివాస్ విద్యుత్ అధికారులపై మండిపడ్డారు, మొయినాబాద్ ఏ. ఈ , హేము నాయక్,విద్యుత్ సమస్య కోసం ఫోన్ చేసి కూడా ఫోన్ లేపి మాట్లాడిన పాపాన పోలేదు, చిన్న చినుకులు పడితే విద్యుత్ కి అంతరయం, ఇది మొయినాబాద్ విద్యుత్ అధికారుల పనితీరు ,దవిద్యుత్ లేక చిన్నపిల్లలు ఉడుకబోతతో శతమతమవుతున్న గ్రామ ప్రజలు, దానికి తోడు దోమలు కుట్టడంతో ప్రజలు ఆదోలన చెందుతున్నారు, తక్షణమే విద్యుత్ పై చర్యలు తీసుకుని, ఇలాంటి విద్యుత్ సమస్యలను పరిష్కారం చేయాలని మొయినాబాద్ ఏ .ఈ, హేము నాయక్, బిజెపి నాయకుడు డప్పు శ్రీనివాస్ కోరారు,

# ఘనంగా ఐటిసి ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా కార్యక్రమం

**హైదరాబాద్, మే 28 (ప్రజా జ్యోతి) :** ఇన్ స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ డవలప్మెంట్ సహకారంతో ఐటిసి లిమిటెడ్ ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రోగ్రాంను విజయవంతంగా ముగించింది. ఈ సందర్భంగా ఐటీసీ లిమిటెడ్ న్యూట్రిషన్ సైన్సెస్ లీడ్ డాక్టర్. అగాథ బెట్సీ, ఇన్ స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ డవలప్ మెంట్ డైరెక్టర్ డాక్టర్ శంతను శర్మ మాట్లాడుతూ అక్టోబర్ 2024లో ప్రారంభించబడిన ఈ కార్యక్రమం అయోడిన్ లోపం వలన కలిగే వ్యాధుల(ఐడీడీ)పై చైతన్యం కలిగించే లక్ష్యాన్ని కలిగి ఉందన్నారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణాల్లోని 30 జిల్లాల్లో ఆరోగ్యకరమైన ఆహారపు పద్ధతులను గురించి ప్రచారం చేస్తోందన్నారు. కేవలం ఏడు నెలల స్వల్ప కాలంలో, కార్యక్రమం తన ప్రారంభపు లక్ష్యాన్ని అధిగమించిందని, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, యుక్త వయస్సు బాలికలు, బాలురు సహా 7.5 లక్షల ప్రజల పై వినూత్నమైన, పెద్ద ఎత్తున ప్రభావవంతమైన పద్ధతుల ద్వారా సానుకూలంగా ప్రభావం చూపించిందన్నారు. అయోడిన్ లోపం వలన కలిగే వ్యాధులు, అయోడిన్ ప్రయోజనాలు, ఇతర కీలకమైన సూక్ష్మ పోషకాలు, సమగ్రమైన పౌష్టికాహారం, ఆరోగ్యకరమైన ఆహారపు పద్ధతుల గురించి విస్తృతంగా చైతన్యం కలిగించడానికి ఐటీసీ ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రోగ్రాం రూపొందించ బడిందన్నారు. దీనిని అమలు చేయడంలో భాగంగా శాశ్వతంగా ప్రవర్తనలో మార్పు కలగడం, ఆరోగ్య ఫలితాల గురించి సమాజాలు బాధ్యతవహించడం నిర్ధారించడానికి ఈ కార్యక్రమం సమాజంలో అవగాహన కలిగించడం, సాంస్కృతిక పరమైన జోక్యాలు, సాంకేతిక ఆవిష్కరణ, సామర్థ్య రూపకల్పనల మిశ్రమంతో దృఢంగా, పలు రకాల విధానాలతో రూపొందించ బడిందన్నారు. పాఠశాలల్లో 48 స్మార్ట్ బోర్డ్స్ ఏర్పాటు చేయడంతో పాటు 42 వాల్ పెయింటింగ్స్, విద్యార్థులతో కూడిన 67 పాఠశాల అవగాహన సమావేశాలు నిర్వహించ బడ్డాయని, పోషకాహారంపై డిజిటల్ అభ్యాసనలు ప్రారంభించ బడ్డాయన్నారు. 33 సమావేశాల్లో 5,462 మంది ఫ్రంట్ లైన్ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వబడింది అన్నారు. అయోడిన్, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం గురించి ముందస్తుగా రికార్డ్ చేసిన ఆడియో సందేశాలు 48 వేల మందిలో వ్యాప్తి చేయబడగా, షార్ట్ టెక్స్ట్ మెసేజ్లు 39 వేల మందికి పైగా ప్రజలకు పంపించబడ్డాయని చెప్పారు.




# మొయినాబాద్ మండలంలో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించిన పామేనా భీమ్ భరత్

### కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేద ప్రజలకు న్యాయం

**మొయినాబాద్ మే 28 (ప్రజా జ్యోతి ):** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ రామ్ నగర్ , నక్కల పల్లి, ఏత్ బార్ పల్లి , తోల్ కట్ట గ్రామాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు పథకాన్ని లబ్ధి దారులకు చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్ నియామక పత్రాలు ఇచ్చి ప్రారంభించారు. ఈ స్కీమ్ ద్వారా అర్హులైన పేదలందరికీ సొంత ఇల్లు కట్టుకునేందుకు రూ. 5 లక్షలు ఆర్థిక సాయం అందిస్తామన్నారు వచ్చే ఆర్థిక సంవత్సరానికి గానూ ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇండ్లను కేటాయించింది. కాగా మొదటి విడతలో సొంత జాగా ఉన్నవారికే ఇండ్లను కేటాయిస్తోంది ప్రభుత్వం. వచ్చే విడత నుంచి ఇంటి స్థలం లేని వారికి ప్లాట్ మంజూరు చేసి రూ. 5 లక్షలతో ఇల్లు నిర్మించనుంది అని తెలియజేశారు ,మరియు ఎస్టీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారికి అదనంగా రూ. లక్ష సాయం అందించనున్నట్లు తెలిపారు. అంటే బీసీ, మైనార్టీ వర్గాలకు ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షలు సాయంగా అందిస్తుంటే, ఎస్సీ, ఎస్టీలకు మాత్రం రూ. 6 లక్షలు సాయం అందించనున్నట్లు తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల హామీల్లోనూ ఈ వాగ్ధానం చేసింది. ఇందిరమ్మ ఇండ్లు స్కీమ్ ద్వారా ఇల్లు కట్టుకునేందుకు ఎస్టీ, ఎస్టీలకు రూ. 6



లక్షలు, ఇతరులకు రూ. 5 లక్షలు సాయంగా అందిస్తామన్నారు ఇప్పుడు అందుకు అనుగుణంగానే హామీని అమలు చేస్తోంది అని కొనియాడారు,ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను మహిళల పేరు మీదే అందించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. మహిళలు సంతోషంగా ఉంటే రాష్ట్రం బాగున్నట్లే అని పేర్కొంది. అందుకే ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను మహిళ పేరు మీద మంజూరు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ గారు మొయినాబాద్ మండలం అధ్యక్షులు మానయ్య,ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాల కృష్ణ రెడ్డి, ఎంపీటీసీ కేబుల్ రాజు, ఎంపీటీసీ గణేష్, నర్సింగ్ విఠల్ ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు,

## హనుమాన్ ఆలయ నిర్మాణానికి లక్ష విరాళం

**చేవెళ్ల మే 28(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ ఆలయ నిర్మాణం కొరకు చేవెళ్ల మాజీ జెడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి లక్ష రూపాయలు విరాళం ఆలయ కమిటీ సభ్యులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలన్నారు. దేవాలయాల నిర్మాణాల కోసం దాతలు ముందుకు రావాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం విరాళం అందజేసిన మాజీ జెడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ అనూష సత్తయ్య గౌడ్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.





## అధికృత డీలర్లకు ఏ డి ఏ హెచ్చరిక. విత్తనాలనుఅధిక ధరలు అమ్మిన. లైసెన్స్ రద్దు చేయబడును.

కల్హే ర్. 28.మే.ట ప్రజా జ్యోతి: ఖరీఫ్ సాగుకు 60 మిల్లీమీటర్ల వర్షం కురిశాకే రైతులు విత్తనాలు విత్తుకోవాలని ఖేడ్ వ్యవసాయ సహాయ సంచాలకులు నూతన్ కుమార్ అన్నారు. ఈసారి వానకాలం సీజన్కు ముందుగానే ఋతు పవనాలు ఆగమనం కావడం సంతోషకరమని పేర్కొన్నారు. అధీకృత డీలర్లు, రైతులకు విత్తనాలను అధిక ధరలకు అమ్మితే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. మార్కెట్లో ప్రస్తుతం ఉన్న ఏ కంపెనీ ఎరువులైనా వాడుకోవచ్చని సూచించారు. నియోజ కవర్గం లోని అన్ని మండల కేంద్రాలలో ఉన్న రైతులు తమ సంబధిత ఏ. ఈ ఓ. లను సంప్రదించి రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ పై ఇస్తున్న జిలగు. జనము విత్తనాల సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోగలరు. బుధవారం రోజు జీలుగు. జనుము సబ్సిడీ విత్తనాలను నారాయణఖేడ్ సహాయ వ్యవసాయ సంచాలకులు నూతన కుమార్ రైతులకు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సతీష్ రఘునాథ్ సురేష్ రాందాస్ హరీష్ ఏఈఓలు మరియు రైతులు పాల్గొన్నారు

## జైహింద్ సభను జయప్రదం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు ప్రతిఒక్కరు సమాయత్తం కావాలి

- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పిలుపు

కూకట్ పల్లి, మే 28 (ప్రజా జ్యోతి) : ఆల్ ఇండియా ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు టీపీసీసీ నిర్వహిస్తున్న జైహింద్ యాత్రను విజయవంతం చేయాలని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఏఐసిసి ఇన్చార్జ్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తో పాటు ఇతర కాంగ్రెస్ నాయకులు హాజరుకానున్నారు. ఈనేపద్యంలో సభ విజయవంతం కావడానికి తీసుకోవలసిన చర్యలను ఆయన బుధవారం బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో చర్చించారు. నియోజకవర్గంలో నుంచి నాయకులు, కార్యకర్తలు పార్టీ అభిమానులు భారీ సంఖ్యలో తరలిరావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# రాజీవ్ యువవికాసం లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలి



సంగారెడ్డి , మే 28 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి : జిల్లాలో వివిధ సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై అదనపు కలెక్టర్లు, గృహ నిర్మాణ, నీటిపారుదల, మున్సిపల్, మండల అభివృద్ధి అధికారులతో బుధవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని, ఈ పథకం అర్హత గల వారిని ఎంపిక చేయాలని అధికారులు ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2వ తేదీన రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసే నేపథ్యంలో జిల్లాలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా, నిజాయితీగా నిర్వహిం చాలని తెలిపారు. రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల లిస్ట్ ఫైనల్ చేసి బ్యాంకర్లకు పంపిణీ చేసి, బ్యాంకర్ల నుంచి అధికారులు లిస్ట్ తీసుకోవాలన్నారు. రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై మాట్లాడుతూ అర్హత గల పేదలందరికీ రెండో విడత ఇందిరమ్మ ఇల్లు అందించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో ఎలాంటి ఇసుక కొరత లేదని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఉచితంగా ఇసుకనందిస్తున్నామని తెలిపారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల జాబితా త్వరితగతిన అందించాలని అధికారుల ఆదేశించారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణలు ఎంతవరకు వచ్చాయి ? రెండో విడతలు ఎంతమంది అర్హత సాధించారు. జిల్లావ్యాప్తంగా ఇంకెన్ని అవసర మవుతాయి? అని జాబితా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ముందుగానే ఋతు పవనాలు రావడం వల్ల వర్షాలతో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనాలని, వర్షాల వల్ల త్రాగునీరు విద్యుత్ లాంటి సమస్యలు రాకుండా ముందే చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. ఈ టెలి కాన్ఫరెన్స్లో రెవిన్యూ,గృహ నిర్మాణ, నీటి పారుదల, మున్సిపల్, మండల అభివృద్ధి అధికారులు, పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు జూన్ 2న పత్రాలు మంజూరీ

(మొదటి పేజీ తరువాయి)



మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కేటగిరీలను కలుపుకుని రాజీవ్ యువ వికాసం పథకానికి 1623764 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎంపిక చేసిన లబ్ధిదారులకు జూన్ 02 వ తేదీ నుండి మంజూరీ పత్రాలు అందజేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. జూన్ మాసంలో రూ. 50 వేలు, రూ. లక్ష లోపు సబ్సిడీ రుణ కేటగిరీలలోని సుమారు 85 వేల మంది లబ్ధిదారులకు మొదటగా మంజూరీలు తెలుపడం జరుగుతుందని అన్నారు. అన్ని జిల్లాలలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా మంజూరీ ప్రత్రాల పంపిణీకి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లకు సూచించారు. మంజూరీలు తెలుపబడిన లబ్ధిదారులకు జూన్ 10 నుండి 15వ తేదీ వరకు యూనిట్ల స్థాపన, నిర్వహణ, మార్కెటింగ్, తదితర అంశాలపై శిక్షణ ఉంటుందని తెలిపారు. జూన్ 16 నుండి 20 వ తేదీ వరకు సబ్సిడీ మొత్తాలను విడుదల చేస్తారని, 21 నుండి 30 వ తేదీ వరకు యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ షెడ్యూల్ ను అనుసరిస్తూ జులై మాసంలో లక్ష నుండి రెండు లక్షల రూపాయల లోపు కేటగిరికి చెందిన సుమారు లక్ష మంది లబ్ధిదారులకు, ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో రెండు లక్షల నుండి 4 లక్షల కేటగిరీకి చెందిన మరో మూడు లక్షల పైచిలుకు మంది లబ్ధిదారులకు మంజూరీలు తెలుపడం జరుగుతుందని వివరించారు. ఐదు విడతలలో ఐదు లక్షల మంది లబ్ధిదారులకు రాజీవ్ యువ వికాసం పథకం కింద ప్రభుత్వం సబ్సిడీ రూపంలో 6260 కోట్ల రూపాయలను, బ్యాంకు లింకేజీ కింద 1667 కోట్ల రూపాయలను కలుపుకుని సుమారు 8 వేల కోట్ల రూపాయలను వెచ్చిస్తోందని తెలిపారు.ం దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి లబ్ధిదారుడు తప్పనిసరిగా యూనిట్లను స్థాపించుకుని ఆర్థిక పురోగతి సాధించేలా పక్కా ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. స్థానిక పరిస్థితులు, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా లబ్ధిదారులు యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని హితవు పలికారు. మంజూరు చేసిన యూనిట్ల స్థాపన అనంతరం వాటి పనితీరు, నిర్వహణ తీరుతెన్నులను పర్యవేక్షించేందుకు జిల్లాలో మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. మే 29, 30 తేదీలలో జరిగే ఇంచార్జి మంత్రుల సమావేశాలలో రాజీవ్ యువ వికాసం పై చర్చించి తుది జాబితా ఆమోదం చేయాలని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, లబ్ధిదారులు ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసే లబ్ధిదారులకు పూర్తి అవగాహన కల్పించిన తర్వాత యూనిట్ గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రభుత్వం వెచ్చించే నిధులు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని, ఒక ప్రాంతంలో ఒకే తరహా యూనిట్లు ఎక్కువ సంఖ్యలో స్థాపించినట్లైతే లబ్ధిదారుల మధ్య పోటీ విపరీతంగా నెలకొనే అవకాశం ఉన్నందున వేర్వేరు యూనిట్లు నెలకొల్పేలా చూడాలన్నారు. ఇటుకల తయారీ, సెంట్రింగ్ వంటి వాటికి ముందుకు వచ్చే వారికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ క్రాంతి వల్లూరు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , ఎస్సీ కార్పొరేషన్ అధికారి రామాచారి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి అఖిలేష్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్, మైనారిటీ సంక్షేమ అధికారి దేవుజా,లీడ్ బ్యాంక్ మేనేజర్ నర్సింగ రావు పాల్గొన్నారు.

# హలో మాదిగ.. చలో వరంగల్

చేవెళ్ల మే 28(ప్రజా జ్యోతి): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఢిల్లీలో 27 వ తేదీన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పద్మశ్రీ అవార్డును అందుకొని రైలు మార్గం ద్వారా 31 వ తేదీన ఉదయం 10 గంటలకు వరంగల్ చేరుకుంటున్న సందర్భంగా చేవెళ్ల మండలం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి కృష్ణ అన్నకు స్వాగతం పలకాలని కోరారు. అలాగే వరంగల్లో అదే రోజు ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సమావేశం నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు డ్రెస్ కోడ్ తప్పనిసరిగా ధరించాలని కోరారు.





## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం

**యాచారం, మే 28 (ప్రజాజ్యోతి):** ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లలో భాగంగా బుధవారం యాచారం, గడ్డమల్లయ్యగూడ, చౌదంపల్లిలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి ముగ్గు పరిచి ఇళ్ళ నిర్మాణ పనుల్ని అధికారులు ప్రారంభించారు. ఎంపీడీవో శైలజ మాట్లాడారు. ఇళ్ల నిర్మాణానికి విడతలవారీగా ప్రభుత్వం నిధులు మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. లబ్ధిదారులంతా నిర్ణీత గడువులోగా ఇంటి నిర్మాణాలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన సూచనల మేరకే ఇంటి నిర్మాణం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీలత, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



**చేవెళ్ల మే 28(ప్రజా జ్యోతి):** తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను జూన్ రెండో తేదీ లోపు ప్రారంభించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ యాలాల మహేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం ఉద్యమకారుల హామీలు అమలు కొరకు సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. గత 2023 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని ఆరు గ్యారెంటీ హామీలలో హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ విజయంలో ఉద్యమకారులు ముఖ్య భూమిక పోషించారని మీరు ఇచ్చిన హామీలను అన్నింటిని నెరవేరుస్తూ ప్రజా ప్రభుత్వంగా పని చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఉద్యమకారులను గుర్తించడానికి కమిటీ ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు జారీ చేయాలని సంక్షేమ పథకాలలో ఇందిరమ్మ ఇళ్లలో రాజీవ్ యువ వికాసం పథకంలో 20% కోటాను ఉద్యమకారులకు కేటాయించాలన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పదివేల కోట్ల బడ్జెట్ ను ఇవ్వాలన్నారు. తెలంగాణ సాంస్కృతిక విభాగంలో వెయ్యి ఉద్యోగాలు కల్పించి ఉద్యమ కళాకారులకి అవకాశం కల్పించాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.

## సామాజిక సేవా కార్యక్రమంలో మలబార్ గోల్డ్

**ప్రజా జ్యోతి ఎల్బీనగర్ ప్రతినిధి:** ప్రపంచ ఆకలి దినోత్సవం సందర్భంగా వనస్థలిపురంలోని మలాబార్ గోల్డ్ నందు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనస్థలిపురం మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి రెడీ టు సర్వ్ ఫౌండేషన్ ఫౌండర్ శంకర్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర యువత కమిటీ అధ్యక్షులు శివ నేత పాల్గొని మలబార్ గోల్డ్ వారి సిఎస్ఆర్ యాక్టివిటీస్ లో భాగంగా 2.50 కోట్ల వ్యాయంతో 70 వేల మందికి ఏర్పాటు చేయబోతున్న హంగర్ ఫ్రీ వరల్డ్ పోస్టర్ని ఆవిష్కరించడం జరిగింది మలాబార్ గోల్డ్ సమాజం పట్ల బాధ్యతగా పేద ప్రజల కోసం ఉచిత ఆహార కార్యక్రమాన్ని నిర్వహించడం వల్ల ఎంతోమంది ఆకలి తీరుతుందని బ్రాంచ్ హెడ్ ఇషాక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ నాగరాజు ఆర్ఎస్ఎస్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ ప్రకాష్, సంతోష్ మరియు మలాబార్ గోల్డ్ ఉద్యోగులు పాల్గొనడం జరగింది.

## సర్పంచ్ ఆశావహులకు గుడ్ న్యూస్.. పంచాయతీ ఎన్నికలపై కీలక ప్రకటన..!

**రంగారెడ్డి జిల్లా, షాబాద్ మే / 26 / ప్రజా జ్యోతి:** రాష్ట్ర వ్యాప్తంగా ఆశావహులు సర్పంచ్ ఎన్నికల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే స్థానిక సంస్థల పాలకవర్గాల పదవీ కాలం ముగిసి 15 నెలలు కావొస్తుంది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం (సెంట్రల్ గవర్నమెంట్) 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయడంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ప్రభుత్వం ఎన్నికల నిర్వహణపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో ప్రజలు కూడా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఓ కీలక అప్‌డేట్ బయటకు వచ్చింది. జూన్ 2, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున లోకల్ ఎలక్షన్లపై సర్కార్ పెద్దలు లేదా సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా కీలక ప్రకటన చేయనున్నట్లుగా తెలుస్తోంది. అదేవిధంగా జూన్ 5 లోగా రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి అధికారిక ప్రకటన కూడా రావొచ్చని సమాచారం. అయితే, రాష్ట్ర పంచాయతీరాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖకమిషనర్ సృజన, ఇతర ఉన్నతాధికారులతో తాజాగా సెక్రటేరియట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సమగ్రంగా చర్చించినట్లుగా తెలుస్తోంది. మరోవైపు పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సొంత పార్టీ ఎమ్మెల్యేల నుంచి ఒత్తిడి వస్తున్న నేపథ్యంలో..ఎన్నికల నిర్వహణకు అంతా సిద్ధం చేసి ఉంచాలని సంబంధిత అధికారులకు సీఎం సూచించనట్లుగా సమాచారం. మరోవైపు కొత్త రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఇండ్లు , సన్నబియ్యం , రాజీవ్ యువ వికాసం లాంటి పథకాలు సర్పంచ్ ఎన్నికల్లో కలిసి వస్తాయని అధికార పార్టీ నేతలు భావిస్తున్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకత , హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్ పార్టీకి ప్రజలకు సర్పంచ్ ఎన్నికల్లో బుద్ధి చెబుతా రంటూ విపక్ష పార్టీల నేతలు కామెంట్ చేస్తున్నారు.

## ఉపాధి లేక కుటుంబ వ్యవస్థ చిన్న భిన్నం

**- నవ చైతన్య విజ్ఞాన సమితి కార్యదర్శి బిఎస్ఆర్ మోహన్ రెడ్డి**



**చేవెళ్ల మే 28(ప్రజా జ్యోతి):** దేశంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు లేకపోవడం మూలంగా కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం అవుతుందని సిపిఐ రాష్ట్ర సభ్యులు బిఎస్ఆర్ మోహన్ రెడ్డి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ( సీపీఐ) ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రస్థాయి జన సేవ దళ్ శిక్షణ శిబిరంలో భాగంగా మూడవరోజు భారత ఆర్థిక వ్యవస్థ- పరిణామాలు అనే అంశం పైన జనసేవ దళ్ రాష్ట్ర కన్వీనర్ పంజాల రమేష్ అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా చైతన్య విజ్ఞాన సమితి కార్యదర్శి బిఎస్ఆర్ మోహన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. దేశంలో బిజెపి ప్రభుత్వం మాత్రం దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే నాలుగో దేశంగా ఉద్భవించిందని చెబుతున్నారు. కాని దేశంలో గ్రామీణ ప్రాంతంలో ఉపాధి అవకాశాలను కల్పించే సూక్ష్మ చిన్న పరిశ్రమలు పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు. దేశం అభివృద్ధి చెందుతుందని చెబుతూనే మరోవైపు దేశంలో ఉన్న వారికి రేషన్ షాపుల ద్వారా 80 కోట్ల మందికి నిత్యవసర సరుకులు అందిస్తున్నామని చెప్పుతున్నారు. ప్రభుత్వాలు ప్రగతిని సాధిస్తున్నయంటునే దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్నటువంటి వ్యవసాయ రంగం పూర్తిగా నిర్లక్ష్యానికి విధ్వంసానికి గురైందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్నటువంటి వారికి కనీస ఉద్యోగ భద్రత లేకుండా అసంఘటిత కార్మికులు రెండు కోట్లకు పైగా పనిచేస్తున్నారని అన్నారు. కుటుంబాలకు ఆర్థిక భరోసా లేకపోవడం మూలంగా గ్రామీణ కుటుంబ వ్యవస్థ అంతా కూడా చిన్న భిన్నం అవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ.. దేశంలో రోజురోజుకు మతోన్మాద శక్తులు పెచ్చరెల్లి పోతున్నాయి. ఆర్ఎస్ఎస్ కనుసైగలోని బిజెపి ప్రభుత్వం ఈ దేశ సంపదను కార్పొరేటు శక్తులకు అప్పనంగా అప్పజెప్పడం కొరకు ముమ్మరమైన ప్రయత్నం చేస్తుందని ఆయన ఆరోపించారు. అందులో భాగంగానే మావోయిస్టు పార్టీ చర్చలకు సిద్ధమని ప్రకటిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరిపి ఈ దేశంలో శాంతిని స్థాపించాలి అనేటువంటి ఉద్దేశం లేకుండా విచక్షణ రహితంగా ఆదివాసులను మావోయిస్టుల పేరుతో కాల్చి చంపుతున్నారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జాతీయ జనసేన ఇన్స్ట్రక్టర్ మురళి, కేరళ ఇన్స్ట్రక్టర్ టీ జీ విష్ణు, తెలంగాణ స్టేట్ ఇన్స్ట్రక్టర్ గోష్క మోహన్, మారుపాక అనిల్ కుమార్, సిద్దినేని కర్ణ కుమార్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రామ స్వామి, రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు ఏం ప్రభు లింగం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, మండల పార్టీ కార్యదర్శి సత్తిరెడ్డి, షాబాద్ మండల పార్టీ కార్యదర్శి నక్క జంగయ్య, ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బుల్, బి కే ఎం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ, ఎన్ ఎఫ్ ఐడబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, బాబురావు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకోవాలి

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య**

**కూలీలతో మహాధర్నా కరపత్రాలు విడుదల**

**యాచారం, మే 28 (ప్రజాజ్యోతి):** ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం కలెక్టరేట్ ముందు జరిగే మహాధర్నాను జయ ప్రదంచేసి బిజెపి కేంద్ర ప్రభుత్వ మెడలు వంచి కూలీల హక్కులు సాధించుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్ చేశారు. ఈ నెల 30న కలెక్టరేట్ ముందు నిర్వహించ తలపెట్టిన మహా ధర్నా కరపత్రాలను చింతపట్ల, నల్లవెల్లి గ్రామాల్లో బుధవారం ఉపాధి హామీ కూలీలతో యాదయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య ఇతర నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడారు. చట్టంలో అనేక మార్పులు తీసుకొచ్చి కూలీలు పనికి దూరం అయ్యేలా చేస్తుందని ఉపాధి హామీ చట్టాన్ని తీసివేసే కుట్రను కేంద్ర బిజెపి ప్రభుత్వం మానుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ తగ్గించి కోతలు విధిస్తుందని నిధులు లేకపోవడంతో కూలీలు కష్టపడి రోజు మొత్తం పనిచేసిన రూ. 100 లేదా 150 కు మించి పడడం లేదన్నారు. చాలా గ్రామాలలో తక్కువ కూలి ఇస్తున్నారని డబ్బులు కూడా ఎప్పుడొస్తాయో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. కూలీలకు 2 నెలల వేతన బకాయిలు విడుదల చేయాలన్నారు. క్రమం తప్పకుండా డబ్బులు చెల్లించకపోవడం కొత్త జాబ్ కార్డులు, కూలీలకు పేస్లిప్పులు ఇవ్వడం లేదని అన్నారు. కూలీల సమస్యల పరిష్కారానికి ఉపాధి హామీ చట్ట పరిరక్షణకు మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు సిహెచ్ సత్యం, ఏ జంగయ్య, పి జంగయ్య, కూలీలు పాల్గొన్నారు.



## ఖరీఫ్ పంటల సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు సదస్సు

**యాచారం, మే 28 (ప్రజాజ్యోతి):** భారత వ్యవసాయ సంక్షేమ శాఖ, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా నేడు చౌదర్పల్లి రైతు వేదిక వద్ద రైతులకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు బుధవారం మండల వ్యవసాయ అధికారి రవినాథ్ తెలిపారు. భాషమోనిగూడ, చౌదర్పల్లి, మొండిగౌరెల్లి, గడ్డమల్లయ్యగూడ రైతులకు నేడు ఉదయం 9 గంటలకు కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు, ఉద్యాన శాఖ డైరెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొననున్నారని తెలిపారు. ఖరీఫ్ పంటలలో సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందించడంతోపాటు రైతుల సమస్యలను శాస్త్రవేత్తల బృందం నేరుగా తెలుసుకుంటారని తద్వారా సమస్యలకు పరిష్కారం సూచిస్తారని పేర్కొన్నారు. సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం, భూసార పరీక్షలు తదితర అంశాలను శాస్త్రవేత్తలు తెలియజేయనున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సంబంధిత ప్రదర్శనలు ఉంటాయన్నారు.


## మొక్కజొన్న పంట అవగాహన సదస్సు

**చేర్యాల,మే28(ప్రజాజ్యోతి):** చేర్యాల పట్టణంలోని ఈడెన్ గార్డెన్ లో మొక్కజొన్న కంపెనీ వారి ఆధ్వర్యంలో మొక్కజొన్న పంట అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో కంపెనీ ప్రతినిధి మాట్లాడుతూ రైతులు %చీఖ%6802 మొక్కజొన్న రకం వాడటం వాళ్ల అధిక దిగుబడి పొందుతారని తెలిపారు. అధిక దిగుబడి పొందాలంటే ఏ సమయంలో ఏ మందులో వాడాలో రైతులకు తెలియజేశారు. సమావేశం అనంతరం చేర్యాల మండలంలోని పది గ్రామాలలోని పది మంది ఆదర్శ రైతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు,రైతులు

## ఏసీపీ గారికి రామకోటి పుస్తకం అందజేసిన రామకోటి రామరాజు

**ఏసీపీ నర్సింలు గారిచే రామనామాలు లిఖింపజేపించిన సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు**

**గజ్వేల్ మే 28 ప్రజా జ్యోతి:** రామ నామమే శాశ్వతమని, ప్రతి ఒక్కరిచే గత 26 సంవత్సరాలనుండి రామనామాన్ని లిఖింపజేపిస్తున్న గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు బుధవారం నాడు కొత్తగా బాధ్యతలు




స్వీకరించిన %ూజూ% నర్సింలు గారికి శాలువ కప్పి రామకోటి పుస్తకాన్ని అందించారు. అందులో శ్రీరామ నామాలను లిఖించి భక్తిని చాటుకున్నారు ఏసీపీ నర్సింలు గారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ లోక కళ్యాణార్థం నేను తలపెట్టిన 1000కోట్ల లిఖిత రామకోటి మహాయజ్ఞంలో అందర్నీ బాగా స్వాములను చేయడమే నా లక్ష్యం అన్నారు. పీఠాధిపతులు, రాజకీయ నాయకులతో పాటు అన్ని శాఖలకు చెందిన వారు ప్రతిరోజు రామకోటి సంస్థ అందించిన పుస్తంలో రామ నామాలు లిఖిస్తున్నారన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, అమెరికా లాంటి ప్రాంతాలలో మా ద్వారా రామనామాన్ని లిఖిస్తున్నరన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు మంజూరు పత్రాలు జారీ చేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య



**షాబాద్, మే 28 ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నేడు షాబాద్ మండలంలోని వివిధ గ్రామాలలో చేవెళ్ల నియోజకవర్గం శాసనసభ్యులు కాలే యాదయ్య ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన మరియు లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. అంతారం,షాబాద్, సంకెపల్లి గూడ,నాగర్ కుంట,హైతాబాద్ గ్రామాలలో,రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి తో కలిసి మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ… అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తామని ఇందిరమ్మ ఇళ్లకు మంజూరు అయినా డబ్బును ఇతర అవసరాలకు వినియోగించుకోకూడదని గ్రామాలలో సొంత ఇంటి స్థలం లేని వారికి ప్రభుత్వ స్థలంలో ప్లాట్లు చేయించి అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, షాబాద్ ఎం.పి.డి.ఓ, మాజీ ఎంపీటీసీ సభ్యులు గుండాల అశోక్, కుమ్మరి చెన్నయ్య, మాజీ సర్పంచులు జనార్దన్ రెడ్డి,నరేందర్ రెడ్డి, ఖాజమీయా పటేల్, బోకుల లింగం, రవీందర్ నాయక్, మహేందర్ గౌడ్ బుచ్చయ్య శేఖర్ రెడ్డి, మునగపాటి నరసింహులు, బేగరీ ఆంజనేయులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సంజీవ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి ,అక్తర్ పాషా,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేవెళ్ల స్వామి, సుభాష్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,శేఖర్ ,సత్యం,దండు రాహుల్ ,నర్సింలు, గౌరీశ్వర్ ముదిరాజ్ ,మల్లేష్,ఎండి. అన్వర్, వెంకటయ్య, జంగయ్య, మల్లేష్, శ్రీనివాస్, మహమ్మద్ కుదూస్ ,మహమ్మద్ రఫీక్, రాఘవేంద్ర స్వామి, దయాకర్,కిషోర్ ,రమేష్, సాయి, ఏకాంబరెడ్డి ,రాజు,జిట్టా శ్రీనివాస్, నారాయణరెడ్డి,రమేష్,అత్తిలి శ్రీనివాస్ రెడ్డి, క్రిష్ణ, యాదయ్య, చంద్రారెడ్డి, సత్తయ్య,బాలయ్య, రవి, ప్రవీణ్, సందీప్,అశోక్,ఆయా గ్రామాల లబ్ధిదారులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ కార్యదర్శులు,ఆయా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొనడం జరిగింది. మునగపాటి నరసింహులు,బేగరీ ఆంజనేయులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సంజీవ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి ,అక్తర్ పాషా,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేవెళ్ల స్వామి, సుభాష్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,శేఖర్ ,సత్యం,దండు రాహుల్ ,నర్సింలు,గౌరీశ్వర్ ముదిరాజ్ ,మల్లేష్,ఎండి. అన్వర్, వెంకటయ్య, జంగయ్య, మల్లేష్, శ్రీనివాస్, మహమ్మద్ కుదూస్ ,మహమ్మద్ రఫీక్,రాఘవేంద్ర స్వామి, దయాకర్,కిషోర్ ,రమేష్, సాయి, ఏకాంబరెడ్డి ,రాజు,జిట్టా శ్రీనివాస్, నారాయణరెడ్డి,రమేష్,అత్తిలి శ్రీనివాస్ రెడ్డి, క్రిష్ణ,యాదయ్య, చంద్రారెడ్డి, సత్తయ్య,బాలయ్య, రవి, ప్రవీణ్, సందీప్, అశోక్,ఆయా గ్రామాల లబ్ధిదారులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామ కార్యదర్శులు,ఆయా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొనడం జరిగింది.

## అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దు

**నంగునూరు( ప్రజా జ్యోతి):** గుర్తు తెలియని వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని షీటీమ్ బృందం ఏఎస్ఐ కిషన్ మహిళా కానిస్టేబుల్ మమత, కానిస్టేబుళ్లు లక్ష్మీనారాయణ, ప్రవీణ్ సూచించారు. రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పాలమాకుల గ్రామ శివారులో ఉపాధి హామీ కార్మికులు పనిచేస్తున్న ప్రదేశానికి వెళ్లి మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సామాజిక రుగ్మతలపై బుధవారం అవగాహన కల్పించారు. మహిళలకు ఏ రకమైన ఇబ్బందులు జరిగిన మహిళలు మౌనం వీడి పోలీసులకు తెలియజేయాలని సూచించారు. మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దని తెలిపారు. ప్రజలు, మహిళల రక్షణ చట్టాలు, షీటీమ్ నిర్వహిస్తున్న విధులు, షీటీమ్ ద్వారా రక్షణ అనే అంశాలను వివరించారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ పోక్సో, షీ టీంలు, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు, నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, మాటలు నమ్మ వద్దన్నారు. సోషల్ మీడియాకు దూరం ఉంటే భవిష్యత్ మంచిగా ఉంటుందని పేర్కొన్నారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, మహిళల భద్రత తమ ముఖ్య బాధ్యత అని చెప్పారు. గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. పాఠశాలకు వెళ్లే పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలని తెలిపారు. సెల్ ఫోన్ ను అవసరం మేరకు మాత్రమే ఉపయోగించాలని చెప్పారు. వేసవి కాలంలో పిల్లలను అయినందున ఎటు పడితే అటు పంపవద్దని, ఈతకు వెళ్ళే పిల్లలతో సంరక్షకులు ఉండేలా చూసుకోవాలని సూచించారు.



## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**కొమురవెల్లి,మే 28,(ప్రజాజ్యోతి)** కొయ్యాడ వెంకటేష్ తండ్రి యాదగిరి అనే వ్యక్తి అనగా తేదీ 27-05-2025 నాడు రాత్రి సుమారు 10 గంటల సమయంలో తను కిరాయికి ఉంటున్న కొమురవెల్లి లోని చెరువుగట్టు దగ్గరలో ఉన్న గదిలో ఉరివేసుకొని మరణించాడు. తన భార్య కొయ్యడ పద్మ చెప్పిన దాని ప్రకారం తన భర్త గత కొంతకాలంగా మద్యానికి బానిసై తనకు తాగడానికి డబ్బులు ఇవ్వమని వేధించేవాడని అదేవిధంగా రాత్రి మద్యం సేవించి తనతో గొడవ పెట్టుకొని తన గదిలోకి వెళ్లి గడియ పెట్టుకున్నాడు. తను ఎంత పిలిచినా గడియ తీయకపోవడంతో పడుకున్నాడేమో అని భావించి తను బయటనే పడుకున్నది మరుసటి రోజు ఉదయం అనగా తేదీ 28-5-2025 నాడు సమయం అందాజ 11 గంటలకు గది తలుపు కొట్టగా తన భర్త ఎంతకీ తలుపు తీయకపోవడంతో భయమేసి చుట్టుపక్కల వారి సహాయంతో తలుపు బద్దలు కొట్టగా తన భర్త కొయ్యడ వెంకటేష్ ఉరి వేసుకుని మరణించి ఉన్నాడు అని, ఇట్టి విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయగా కొమురవెల్లి ఎస్ఐ నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చేర్యాల కు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి రాక

**చేర్యాల,మే28( ప్రజాజ్యోతి ):** భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి రేపు చేర్యాల కు రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. చేర్యాల పట్టణంలోని లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన అనంతరం ఆకునూరు గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు





# తూప్రాన్ డీఎస్పీగా నరేందర్ గౌడ్ బాధ్యతల స్వీకరణ..

**తూప్రాన్ ప్రజా జ్యోతి మే 28:** తుప్రాన్ పోలీస్ సబ్ డివిజన్ నూతన డీఎస్పీగా నరేందర్ గౌడ్ గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు తాను తుప్రాన్ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో డీఎస్పీగా బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలకు పోలీస్ సేవలను సమర్థవంతంగా అందించేందుకు తన వంతు కృషి చేస్తానని డిఎస్పి తెలిపారు. దసబ్ డివిజన్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా గట్టి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతిభద్రతకు ప్రజలు అందరు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా టౌన్ సిఐ రంగా కృష్ణ, నూతన డిఎస్పీ ని కలిసి అభినందనలు తెలియజేశారు.

# బర్దిపూర్ వేదిక పాఠశాలగురువు శివ శంకర్ స్వామి కన్నుమూత




**జహీరాబాద్, మే 28( ప్రజా జ్యోతి న్యూస్ ):** సంగారెడ్డి జిల్లా ఝర సంఘం మండలం బర్దిపూర్ గ్రామం శ్రీ శ్రీ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ వేదిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివ శంకర స్వామి బుధవారం కన్నుమూశారు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడి ఆసుపత్రిలో మృతి చెందినట్టు కుటుంబీకులు తెలిపారు.అయన 500 మంది విద్యార్థులకు వేదిక శిక్షణ, వేదిక విద్యను బోధించాడు. బర్దిపూర్ ఆశ్రమం మొత్తం శోకసముద్రంతో మునిగిపోయింది. వివిధ ఆలయాల్లో అర్చకులుగా స్థిరపడిన తన శిష్యులు తమ గురువు ఇక లేరని తెలియడం తో ఆశ్రమానికి చేరుకొని, చివరిసారి తన గురువును చూసి నిర్జీవ దేహాన్ని చూసి విలపిస్తూ దుఃఖించారు. తన జీవితాని సమాజసేవకు, వేదిక విద్యను బోధిస్తూ వేదిక పాఠశాలకు అంకితం చేశారని కొనియాడారు. ఆయన మృతి బర్దిపూర్ ఆశ్రమానికి, వేదిక పాఠశాల విద్యార్థులకు తీరని లోటు అని తన శిష్యులు పేర్కొన్నారు. ఆయన మృతి పట్ల శ్రీశ్రీశ్రీ 1008 వైరాగ్య శికామణి అవధూత గిరి మహారాజ్, డాక్టర్ మహంత్ సిద్దేశ్వర నందగిరి, మల్లన్న గట్టు స్వామీజీ, బసవలింగం వీరేశ్వర శివాచార్య,వివిధ ఆశ్రమాల పిఠాధిపతులు, గురువులు, ప్రముఖులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# మే 29న తాండూర్ యువత మెగా జాబ్ మేళాని సద్వినియోగం చేసుకోవాలి

**బషీరాబాద్ మే 28 ప్రజా జ్యోతి :** తాండూర్ యువత ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే మనో హర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తాండూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీరటి రామలింగం, శ్రీ పోట్లీ మహారాజ్ దేవాలయం డైరెక్టర్ నీరటి సైదమ్మ యువతకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రనైపుణ్యాభివద్ధి సంస్థ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ మార్కెటింగ్ మిషన్ (ఈజీఎంఎం) ఆధ్వర్యంలో ఈ నెల 29న తాండూరు పట్టణంలోని వినాయక కన్వెన్షన్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మెగా ఉద్యోగ మేళా నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఉద్యోగ మేళాలో మార్కెటింగ్, సేల్స్,ఫార్మసీ, నర్సింగ్ ,రియల్ ఎస్టేట్ , ఐటీ, బ్యాంకింగ్, సెక్యూరిటీతో పాటు తదితర రంగాలలో 50 ప్రైవేట్ కంపెనీలలో దాదాపు 10,000 ఖాళీలకు ఎంపిక ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని వివరించారు. 18 నుంచి 55 సంవత్సరాల వయస్సు గల యువతీ, యువకులు





విద్యార్హత సర్టిఫికెట్స్తో మేళాలో పాల్గొని ఉద్యోగ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని విన్నవించారు. మరోవైపుజాబ్ మేళాలో ఉద్యోగం పొందని వారికి కూడా ఉచితంగా మూడు నెలల పాటు వసతి , భోజన సౌకర్యంతో శిక్షణ ఇచ్చి, ఉద్యోగం కూడా ఇప్పించడం జరుగుతుందని , తాండూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు .

# జిల్లాలో బాల్యవివాహాలు, అక్రమ దత్తత, బాలలపై జరిగే ఆగాయిత్యాలు అరికట్టాలి.

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ (ప్రజాజ్యోతి )28 మే :** జిల్లాకు చెందిన 13 సంవత్స రాల బాలసదనం పాపను కార మార్గదర్శకాలు ప్రకారం పుదుచ్చే చెందిన దంపతులు దత్తత ను పర్యవేక్షస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో మెదక్ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జిల్లాకు చెందిన 13 సంవత్సరాల బాలసదానం పాపను కారా అనేది కేంద్ర ప్రభుత్వం ద్వారా నియమించబడిన సంస్థ, భారతీయ పిల్లల దత్తతను పర్యవేక్షిస్తుంది. ఈ మార్గదర్శకాలు అనుగుణంగా అమ్మాయిని అదికారీకంగా దత్తతకు ఇవ్వడం జరిగింది ఈ అమ్మాయిని పుదుచ్చే చెందిన దంపతులు దత్తత తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకి చెదిన ఎవరైనా పిల్లలను దత్తత తీసుకోవల జిల్లా బాలల పరిరక్షణ విభాగం మెదక్ జిల్లా గారిని సంప్రదించాలని తెలిపారు. అనంతరం బాల్యవివాహాలు మరియు బాలలపై జరిగే ఆగాయిత్యాల ను అరికటండీ అని కరపత్రాలు



జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ మరియు జిల్లా సంక్షేమ అధికారిని హైమావతి ల చేతుల మీదుగా విడుదల చేశారు.

# పరిగి నియోజకవర్గానికి 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు..



**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**

**పరిగి, మే 28 : (ప్రజాజ్యోతి)** పరిగి నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 15 రోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర విద్య మరియు సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టిజిఇడబ్ల్యూఐడిసి) ఎండి గణపతి రెడ్డి పరిగి మునిసిపాలిటీ పరిధిలోని విద్యారణ్య పూరి (తుంకుల్ గడ్డ )యందు 200 కోట్ల రూపాయలతో నిర్మించబోతున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి కావాల్సిన స్థల పరిశీలన చేయడం జరిగింది అని తెలిపారు. మే 27 న ఇంటిగ్రేటెడ్ నిర్మాణానికి 200 కోట్లు మంజూరు చేయడం జరిగింది అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని కులాల, మతాలకు సంబంధించిన విద్యార్థులు ఒకే పాఠశాలలో చదవాలని అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యను అందించాలని



లక్ష్యంతో ప్రతి నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మాణం పూర్తి చేసి విద్యాసంవత్సరం ప్రారంభించాలనే లక్ష్యంతో ఇప్పటికే రాష్ట్రంలోని పలు నియోజకవర్గాలలో పనులు ప్రారంభమయ్యాయని, ముఖ్యమంత్రి పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దాలని ప్రధాన లక్ష్యంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్లు నిర్మిస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా పరిగి నియోజకవర్గానికి సంబంధించి తుంకలగడ్డ విద్యారణ్యపూరిగా పేరుగాంచి అన్ని రకాల పాఠశాలలు కళాశాలలు ఉన్నటువంటి ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. చదువుకుంటే ఎంతటి స్థాయికి అయినా ఎదగడానికి అవకాశం ఉంటుందని కాబట్టి ప్రతి ఒక్కరు చదువులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోమార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పని కృష్ణ, పిఏసిఎస్ చైర్మెన్ యాదవ్ రెడ్డి, వైస్ చైర్మన్ అయూబ్, మండల అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, మాజీ విఎంపిపి సత్యనారాయణ, రాజా పుల్లారెడ్డి, రామకృష్ణ రెడ్డి, చాలా శ్రీనివాస పవర్, సర్వర్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# గోవులను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

**సిర్గాపూర్ మే 28(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ పోలీస్ స్టేషన్లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్సై వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...బక్రీద్ పండగ సందర్భంగా గోవులను ఎవరైనా అక్రమంగా రవాణా చేస్తే అట్టి వాహనాన్ని సీజ్ చేసి , అట్టి వ్యక్తి పై కేసు నమోదు చేయ్యడం జరుగుతుందన్నారు. అనుమతి లేకుండా, ఆధారాలు లేకుండా పశువులను రవాణా చేయ్యరాదని, అక్రమంగా గోవులను తరలిస్తున్నట్టు తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలని ప్రజలను ఎస్సై వెంకట్ రెడ్డి కోరారు. సమాచారం తెలిపిన వారి వివరాలను గొప్యంగా ఉంచుతామన్నారు.

## ఈ.ఎస్.ఐ, ఈ.పి.ఎఫ్ సౌకర్యం లేనివారు ఈ-శ్రమ్ పోర్టల్ లో కామన్ సర్వీస్ సెంటర్ లో ఉచితంగా నమోదు చేసుకోవాలి

**మహబూబ్ నగర్ మే 28 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ) :** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్న కొరియర్, హెూం సర్వీసెస్, ఫుడ్ డెలివరీ, ఏ.సి టెక్నిషియన్స్, డిజైనర్స్, విడియో ఎడిటర్ వంటి విధులు నిర్వహించేవారు, ఈ.ఎస్.ఐ, ఈ.పి.ఎఫ్ సౌకర్యం లేనివారు ఈ-శ్రమ్ పోర్టల్ లో, కామన్ సర్వీస్ సెంటర్ లో ఉచితంగా నమోదు చేసుకోవాలని కార్మికశాఖ ఉప

కార్మిక కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ గౌడ్ బుధ వారం ఒక ప్రకటన విడుదల చేశారు. అమెజాన్, ప్లిఫ్ కార్ట్, టొమాటో, స్విగ్గి వంటి సంస్థలలో పనిచేసే వారిని కార్మికులుగా గుర్తిస్తూ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను వర్తింపజేస్తుందని పేర్కొన్నారు. సందేహాలకు హెల్ప్ లైన్ నెంబర్ 14434 కు సంప్రదించాలని కోరారు.

## లక్ష్మీదేవి అమ్మవారికి బంగారు కమ్మల వితరణ

**ప్రజాజ్యోతి మే 28.(గద్వాల డివిజన్):** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వెలసిన లక్ష్మీదేవి అమ్మవారికి బుధవారం మల్దకల్ గ్రామానికి చెందిన భక్తులు నరహరి శ్రీనివాసులు శెట్టి దంపతులు రెండు గ్రాముల బంగారు కమ్మలను ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు సమక్షంలో అర్చకులకు అందజేశారు. అనంతరం అర్చకులు వాటిని పూజలు నిర్వహించి అమ్మవారికి అలంకరింపజేశారుఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు దాతకు స్వామి వారి శేష వస్త్రం చరిత్ర పుస్తకం అందజేశారు.

# బిటి రోడ్డు మరమ్మతు పనులను పరిశీలించిన

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మే 28:** అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ..అలంపూర్ నియోజకవర్గం అయిజ నుండి కర్నూల్ కి వెళ్లే రోడ్డు మార్గమధ్యలో దర్గా సమీపంలో బ్రిడ్జి కల్వర్టు చాలా కాలం నుండి శిథిలా వ్యవస్థలో ఉన్న ఆ బ్రిడ్జి కల్వర్టులను 6 కిలోమీటర్ల వరకు బిటి రోడ్డు మరమ్మతుల పనులను చేపట్టేందుకు3 కోట్ల 50 లక్షల నిధులతో బ్రిడ్జి కల్వర్టు లను 6 కిలోమీటర్లు వరకు చేపట్టడం జరిగింది. మరియు ఇబ్బందులు కలవకుండా త్వరగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏక్లాస్ పురం నరసింహారెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ సంకపురం రాముడు,ఐజ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ మాల నరసింహులు, యాపదిన్నె మాజీ సర్పంచ్ మద్దిలేటి, బింగి దొడ్డి మాజీ ఎంపిటిసి చిన్న రాముడు,నౌరోజీ క్యాంపు మాజీ సర్పంచ్ భద్రయ్య, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నేశ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 31న సీడ్ పత్తి రైతులు గద్వాలకు తరలిరావాలి

**ప్రజాజ్యోతి మే 28(గద్వాల డివిజన్)**

జోగులాంబ గద్వాల జిల్లాలో సీడ్ పత్తి రైతు : ను సీడ్ కంపెనీలు మరియు ఆర్గనైజర్లు అనేక రకాలుగా దోపిడీ చేస్తున్నారని, ఈ విషయంపై నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు నివేదిక అందజేయడానికి జిల్లాలో ఉన్న సీడ్ పత్తి సాగు చేయు రైతులు ఈ నెల 31 శనివారం నాడు పెద్ద ఎత్తున గద్వాల జిల్లా కేంద్రానికి తరలిరావాలని దరూర్ మండల కేంద్రంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యాలయంలో ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవింద్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీడ్ పత్తి సాగు చేస్తున్న రైతులను కంపెనీలు మరియు ఆర్గనైజర్లు రోజుకో కొత్త నాటకానికి తెర లేపుతూ అన్యాయంగా నట్టేట ముంచుతున్నారని వారి దోపిడీకి అడ్డుకట్ట వేయాలని కోరారు. ప్యాకెట్ పై రేట్లు పెంచాల్సిన కంపెనీలు మరియు ఆర్గనైజర్లు రేట్లు పెంచకుండా రైతులను అన్యాయం చేస్తున్నారని అలాగే పాస్ అయిన విత్తనాలను ఫెయిల్ అయినట్లు నిర్ధారణ చేసి అనేక రకాలుగా రైతులను మోసం చేస్తూ అప్పులపాలు చేసి కొత్త నాటకానికి తెరలేపుతున్నారని ఆరోపించారు మొదటినుంచి సీడ్



పత్తి రైతుల తరపున నడిగడ్డ హక్కుల పోరాట సమితి పోరాటం చేస్తుందని ఆర్గనైజర్ల దోపిడీ అడ్డుకట్ట వేయడానికి రైతులను మమేకం చేయడానికి ఎల్లప్పుడు ముందుంటుందని అన్నారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారికి కంపెనీలు మరియు ఆర్గనైజర్లు చేస్తున్న మోసాలపై సీడ్ పత్తి రైతుల సమస్యల పరిష్కారానికై నివేదిక అందజేయడానికి ఈ నెల 31న జిల్లాలో ఉన్న రైతులు తప్పకుండా గద్వాలకు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు జమ్మన్న ఉపాధ్యక్షులు అడవి ఆంజనేయులు మల్దకల్ ఆంజనేయులు మండల కార్యదర్శి రాము నాయకులు వీరేష్ గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# పభుత్వాలు మారిన.. అమ్రాబాద్ తలరాత మారాలే..!

**నాగర్ కర్నూల్ మే 28 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని అమ్రాబాద్ కేంద్రంలో ప్రభుత్వాలు మారిన అమ్రాబాద్ మండల ప్రజల గుక్కెడి నీళ్ల తలరాత మారాలేదని బిజెపి ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు పేర్కొన్నారు .బుధవారం అమ్రాబాద్ కేంద్రంలో తీవ్ర నీటి ఎద్దడి నెలకొందని ఖాళీ బిందెలతో నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా గంగిశెట్టి నాగరాజ్ మాట్లాడుతూ కేంద్రంలో 8 బోర్లు 8 నెలల నుంచి పని చేయకపోయినా సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గాని పాలకులు గాని పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన వ్యాఖ్యానించారు. అదే మాదిరిగా మిషన్ భగీరథ నీళ్లు వారం రోజుల నుండి రాకపోవడం తో తీవ్ర నీళ్ల ఎద్దటి నెలకొందని ఆయన వివరించారు. మిషన్ భగీరథ నీళ్లు వచ్చిన రెండు మూడు బిందెలు వచ్చిన తర్వాత పురాయించడం ఆనవాయితీగా మారిందని ఆయన పేర్కొన్నారు. కనీసం ప్రతి ఇంటికి 20బిందెలు నీళ్లు వచ్చిన పూట గడుస్తుందని ఇటు బోర్లు అటు మిషన్ భగీరథ నీళ్లు రాక పట్టణ ప్రజలు కాలకృత్యాలు తీర్చుకోలేక ఎన్నో ఆవాసాలను ఎదుర్కొంటున్న పాలకులు పట్టించుకోకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. అదేవిధంగా అమ్రాబాద్ కేంద్రంలో 8 బోర్లు రిపేర్ లో ఉన్న ఆర్డబ్ల్యూఎస్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహార శైలి ఉందని తీవ్రంగా ఆయన మండిపడ్డారు. ప్రభుత్వంలో ఉన్న పాలకులు కానీ సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ శాఖ అధికారులు పట్టించుకోకపోతే ప్రజలతో కలిసి ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్, మాధగోని సతీష్ కుమార్, భోగరాజు శంకర్, ఎర్ర గిన్నెల వెంకటేష్ చారి, ఎలిజాల అభిరామ్ ఎలిజాల శివ గౌడ్ మొగిలి గణేష్ చరణ్, వినయ్ పట్టణ మహిళలు తదితరులు ఉన్నారు





# ఇచ్చిన మాట ప్రకారం దుబాయ్ కి వెళ్ళిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

**మహబూబ్ నగర్ మే 28 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ) :** దుబాయ్ లో చిక్కుకున్న మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలం పెద్దదర్పల్లి గ్రామానికి చెందిన గోపాల్ ను కలుస్తానని ఇచ్చిన మాట ప్రకారం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ దుబాయ్ వెళ్లి బుధవారం కలిశారు. అక్కడ అడ్వకేట్ %d% లీగల్ కన్సల్టెంట్ బొబ్బిలిశెట్టి అనురాధ తో సమావేశం అయ్యారు. గోపాల్ యొక్క కేసు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇది వరకు నమోదు అయినా కేసుతో పాటు కొత్తగా మరో కేసు నమోదు అయినట్టు ఆమె తెలిపారు. సాధ్యమైనంత త్వరగా కేసు లో బెయిల్ వచ్చే విధంగా కృషి చేయాలని న్యాయవాది ని కోరారు. అనంతరం గోపాల్ తల్లి తో పాటు కుటుంబ సభ్యులతో ఫోన్ లో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. ధైర్యంగా ఉండాలని, త్వరలో ఇంటికి గోపాల్ చేరుకుంటాడని తెలిపారు. న్యాయపరంగా అవసరం అయినా చర్యలు తీసుకుంటున్నామని, త్వరలోనే బెయిల్ వస్తుందని పేర్కొన్నారు. సమస్య ఉందని చెప్పిన వెంటనే స్పందించి దుబాయ్ దాక వచ్చిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కు గోపాల్ బంధువు కామరాం నర్సింహులు కృతజ్ఞతలు తెలిపారు.గోపాల్ ను బయటికి తీసుకువచ్చేందుకు వేగంగా చర్యలు తీసుకోవాలని న్యాయవాదులను కోరినట్టు పేర్కొన్నారు. మాజీ మంత్రి వెంట ప్రముఖ ఎన్నారై గుమ్మడాల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



## రైతు కు న్యాయం చేయాలంటూ కలెక్టర్ ఆఫీస్ కు వద్ద ట్రాక్టర్ తో వస్తున్న రైతు

**గద్వాల (ప్రజా జ్యోతి) మే 28:** జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలంలో వరి కొనుగోలు కేంద్రం నందు వడ్లు ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో ఆగ్రహించిన రైతు నేరుగా ప్రభుత్వం ఇచ్చిన గన్ని బ్యాగుల సంచులతో కలెక్టర్ కార్యాలయంకు తరలివస్తున్న రైతులు ట్రాక్టర్లు.ఇలాంటి దుస్థితి ఎప్పుడు రాలేదని రైతులు ఆవేదన చెందుతున్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలను ఎరువులను అందజేయాలి

**గద్వాల (ప్రజా జ్యోతి) మే 28:** బుధవారం రోజున కేటిదొడ్డి మండలం నందిన్నె గ్రామములో మన గ్రోమోర్ సెంటర్ ను గద్వాల డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అధికారి సంగీతలక్ష్మి తనిఖీ చేశారు.పత్తి విత్తనాలను, ఎరువులను రిజిస్టర్ తో సహ తనిఖీలు చేశారు. రైతులకు నాణ్యమైన పత్తి విత్తనాలను,ఎరువులను అందజేయాలని ఫర్టిలైజర్స్ డీలర్లను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల ఏవో సాజిద్,రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## మటన్ షాపులపై కేసు నమోదు.

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 28:** రెండు మటన్ షాపులపై బుధవారం నాడు కేసు నమోదు చేసినట్లు తూనికల కొలతల జిల్లా అధికారి రవీందర్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ హాస్పిటల్ పక్కన మటన్ వినియోగదారుడు ఇచ్చినటువంటి కంప్లైంట్ మేరకు మటన్ షాపులలో తూనికళ్ళల్లో కొలతలలో చాలా వారకి తేడా వచ్చిందని వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ ద నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ అనే సంస్థలకు వినియోగదారుడు తెలిపాడు ఇట్టి కంప్లైంట్ ని లీగల్ మెట్రాలజీ మహబూబ్నగర్ జిల్లా అధికారి తెలియజేయడం జరిగింది, వెంబడే లీగల్ మెట్రాలజీ అధికారి పి. రవీందర్ స్పందించి అక్కడున్నటువంటి మటన్ షాపులు రైడ్ చేయడం జరిగింది. అక్కడున్నటువంటి మటన్ షాపులను పరిశీలించి వారి దగ్గర ఉన్నటువంటి బాట్లని అదేవిధంగా ఎలక్ట్రిక్ కాంటలను పరిశీలించి అవకతవకలు ఉన్నటువంటి ఎలక్ట్రానిక్ కాంటలను హ్యాండ్ ఓవర్ చేసుకొని అట్టి దళారీ ని వినియోగదారులను మోసం చేస్తున్నటువంటి రెండు మటన్ షాపులపై కేసులు నమోదు చేస్తూ చర్యలు తీసుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ వినియోగా దారుడు ముందుకువచ్చి మాకు సమాచారం అందించినందుకు వినియోగదారుడు నష్ట పోకుండా చర్యలు తీస్కుంటామని ఆయన తెలిపారు. ఎన్జీవో సంస్థల వారు మాట్లాడుతూ వినియోగదారులు ముందుకొచ్చి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తే తప్పకుండా న్యాయం జరుగుతుందని వారు తెలిపారు. మటన్ వినియోదారులకు ఎక్కడ తూనికల కొలతల విషయంలో మోసం చేయరాదని వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ నేషనల్ చైర్మన్ బలగం పూర్ణచందర్ గౌడ్ అదేవిధంగా మహబూబ్నగర్ జిల్లా డబ్ల్యు సి ఆర్ చైర్మన్ ప్యాట విజయ్ రెడ్డి అదేవిధంగా దీ నేషనల్ కన్స్యూమర్ రైట్స్ నేషనల్ చైర్మన్ అండ్ ఫౌండర్ సాయి రమేష్ అన్నారు. ఇలా మోసం చేస్తున్నటువంటి వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మటన్ షాపుల యజమాన్యాలు మటన్ వినియోగదారులు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఏడాదినరలోనే 2122 కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

**ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలకు ఆర్థిక సాయం అందించడంలో ముందుంది: మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 28 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత అది నేను ఎమ్మెల్యేగా అయినా 18 నెలల్లోనే మక్తల్ నియోజకవర్గంలోని 2122 మంది పేదింటి ఆడ పిల్లల పెళ్లిళ్లకు రెండు వేల రెండు ఒక వంద ఇరువై రెండు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేయడంతో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 1874 మంది బాధితులకు 8 కోట్ల 55 లక్షలు రుపాలయలను పంపిణీ చేశామని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పరిస్థితులు ఇబ్బందులు ఉన్న పేదోడికి సహాయం అందించే కార్యక్రమాల్లో భాగంగా కళ్యాణ,లక్ష్మి షాదీ ముబారక్, సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఎక్కడ కూడా వెనకంజ వేయకుండా ప్రజలకు అండగా నిలిచేందుకు లబ్ధిదారులకు ఆర్థిక చెక్కులను పంపిణీ కార్యక్రమాన్ని నిర్విరామంగా కొనసాగిస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మక్తల్ నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటైన 18 నెలల్లోనే కేవలం ఒక్క మక్తల్ నియోజకవర్గానికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం ద్వారా ఇరవై ఒక్క కోట్ల 22 లక్షల రూపాయలను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. అంతేకాకుండా వివిధ ఆర్థిక ఇబ్బందులతో వైద్యం కోసం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న బాధితులకు 8 కోట్ల 55 లక్షలు రుపాలయలను అందించి పేద ప్రజలకు అండగా నిలిచామన్నారు. కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకానికి దరఖాస్తు చేసుకున్న మూడు నెలల్లో ఆర్థిక సహాయం చెక్కులను తమ ప్రభుత్వం మంజూరు చేసిందని సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా వైద్యం కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ వీలైనంత త్వరగా ఆర్థిక సహాయం అందిస్తున్నామని, మరి కొంతమంది బాధ్యతలకు వైద్యం కోసం ఇబ్బందులు కలగకుండా ఎన్ఓసి లను కూడా ఇస్తున్నామన్నారు తమ ప్రభుత్వం ఎప్పుడు పేదల పక్షాన ఉంటుందని ప్రభుత్వ ఆర్థిక పరిస్థితులు బాగులేనప్పటికీ పేద ప్రజలకు సహాయం అందించడంలో ముందుంటున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రవికుమార్, ఏఎంసి వైస్ చైర్మన్ గణేష్, మక్తల్,మాగనూరు,కృష్ణ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## బర్రెలు పొలంలో పడ్డాయాని దళిత మహిళపై విచక్షణరహితంగా దాడి

**గద్వాల (ప్రజా జ్యోతి) మే 28:** ఒక మహిళ అని చూడకుండా గా విచక్షరహితంగా ప్రవర్తించిన విష్ణువర్ధన్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి ఈ సమాజం ఎటు పోతుందో అర్థం కాని స్థితిలో ఉంది. జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన దళితులు లక్ష్మి వారి భర్త నరసింహులు నిన్న వారి అక్క గ్రామమైన శెట్టి ఆత్మకూరు గ్రామానికి వెళ్లి బర్రెలు మేపడానికి వారి బంధువులతో కలిసి వీరు మంగళవారం సాయంత్రం అందాజా మూడు గంటల సమయంలో పొలం నుండి ఇంటికి తిరిగి బర్రెలు తీసుకు వస్తున్న సమయంలో శెట్టి ఆత్మకూరు గ్రామానికి చెందిన విష్ణువర్ధన్ రెడ్డి అయన పొలంలో బర్రెలు పడ్డాయనే నెపంతో నర్సింహులు భార్య దళిత లక్ష్మీనీ విచక్షణరహితంగ దాడి చేసి మాదిగ లంజదానా అని కులం పేరుతో దూషించి ముఖంపై ఘోరంగా చేతులతో కొట్టడంతో నోట్లు ఉన్న పళ్ళు రెండు విరిగి పోయాయి,విపుల మీద దాడి చేయడంతో స్పృహ లేకుండా లేకుండా పడిపోయింది. విష్ణువర్ధన్ రెడ్డి గతంలో కూడా ఇలాగే దళితులతో గొడవపడేవాడు అని బాధితులు వాపోయారు. దళితులని ఉద్దేశపూర్వకంగానే దాడి చేసి అహంకారంతో కులం పొగరుతో లక్ష్మీని ఘోరంగా దాడి చేయడన్ని తీవ్రంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం జిల్లా అధ్యక్షుడు మాచర్ల ప్రకాష్ ఖండించారు,గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్లో ఎస్సై శ్రీకాంత్ కి లక్ష్మీ భర్త నరసింహులు ఫిర్యాదు చేయడం జరిగింది,దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మాచర్ల ప్రకాష్ అన్నారు. అదేవిధంగా గద్వాల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మీని నాగర్ దొడ్డి వెంకట రాములు,మాచర్ల ప్రకాష్ వారి టీం పరామర్శించారు.



## అటవీశాఖ ఆధ్వర్యంలో బహుమతుల ప్రధానం

**మహబూబ్ నగర్ మే 28 ( ప్రజా జ్యోతి ప్రతినిధి:** స్థానిక మయూరి ఎకో పార్క్ లో అటవీశాఖ ఆధ్వర్యంలో నక్షత్ర ఈవెంట్స్ వారు బుధవారం జానపద గేయాల పోటీలు, అనన్య అకాడమీ వారు కూచిపూడి నాట్య ప్రదర్శనని నిర్వహించారు. ఈ షో సందర్శకులను ఎంతో ఆకట్టుకుంది. అదేవిదంగా జానపద గేయల పోటీలలో సీనియర్ విభాగం లో మొదటి బహుమతి పొందిన ఎం. మహేష్ (చిన్న చింతకుంట )రెండవ బహుమతి వి. ప్రభాకర్,( మహబూబ్ నగర్ )తృతీయ బహుమతి రామాంజనేయులు (అవంచ )జూనియర్ విభాగం లో మొదటి బహుమతి జి. తన్మాయి ద్వితీయ బహుమతి లహరి తృతీయ బహుమతి హర్షిత లకి మెడల్స్ తో పాటు అటవీ శాఖ తరపున పార్టిసిపేషన్ సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎల్. శేఖర్ చౌహాన్(ఫోక్ సింగర్)జడ్జి గా వ్యవహారించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ తరపున మహబూబ్ నగర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కామలుద్దీన్, మొహమ్మదాబాద్ రేంజ్ ఆఫీసర్ అబ్దుల్ హై పార్క్ సెక్షన్ ఆఫీసర్ వాసవి, నక్షత్ర ఈవెంట్స్ ఆర్గనైజర్ నరేష్ పాల్గొన్నారు.

## అమ్మాయిలు ఎలాంటి ఇబ్బందులు ఎదురైన అధిగమించి ఉన్నత లక్ష్యాలను సాధించాలి

**వనపర్తి ప్రతినిధి, మే 28 (ప్రజా జ్యోతి):** అమ్మాయిలు ఎలాంటి ఇబ్బందులు ఎదురైన అధిగమించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆర్డీఎస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ అన్నారు. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఇండియన్ లిటరసీ ప్రాజెక్ట్ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని బాలభవన్ విద్యార్థులకు ఎంహెచ్ఎం పైన డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించి వారికి బహుమతులు ప్రధానం చేశారు. సేవ్ గర్ల్స్ అనే దానిపైన వారి తోటి విద్యార్థులతో మాట్లాడించడం, అమ్మాయిలకు ఏమైన ఇబ్బందులు ఎదురైతే ఎలా అధిగమించాలనే దానిపైన ఆర్డీఎస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ చిన్నారులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి మాట్లాడుతూ విద్యార్థులు గోల్ అనేది కచ్చితంగా పెట్టుకోవాలనీ దానిని సాధించడానికి ఒక ప్రణాళిక తయారు చేసుకొని దాని ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెంట్, డ్రాయింగ్ టీచర్ నిరూష, డాన్స్ టీచర్, క్రాఫ్ట్ టీచర్, ఆర్డీఎస్ స్వచ్ఛంద సంస్థ జ్యోతి, శ్రీలక్ష్మి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మాయిలు ఎలాంటి ఇబ్బందులు ఎదురైన అధిగమించి ఉన్నత లక్ష్యాలను సాధించాలి

**వనపర్తి ప్రతినిధి, మే 28 (ప్రజా జ్యోతి):** అమ్మాయిలు ఎలాంటి ఇబ్బందులు ఎదురైన అధిగమించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆర్డీఎస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ అన్నారు. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఇండియన్ లిటరసీ ప్రాజెక్ట్ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని బాలభవన్ విద్యార్థులకు ఎంహెచ్ఎం పైన డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించి వారికి బహుమతులు ప్రధానం చేశారు. సేవ్ గర్ల్స్ అనే దానిపైన వారి తోటి విద్యార్థులతో మాట్లాడించడం, అమ్మాయిలకు ఏమైన ఇబ్బందులు ఎదురైతే ఎలా అధిగమించాలనే దానిపైన ఆర్డీఎస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ చిన్నారులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి మాట్లాడుతూ విద్యార్థులు గోల్ అనేది కచ్చితంగా పెట్టుకోవాలనీ దానిని సాధించడానికి ఒక ప్రణాళిక తయారు చేసుకొని దాని ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెంట్, డ్రాయింగ్ టీచర్ నిరూష, డాన్స్ టీచర్, క్రాఫ్ట్ టీచర్, ఆర్డీఎస్ స్వచ్ఛంద సంస్థ జ్యోతి, శ్రీలక్ష్మి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## చేపల చెరువుల పై చర్యలు తీసుకోలి కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన వెంకటేష్

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మే 28:** అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల పరిధిలో ఉన్న చేపల చెరువులపై చర్యలు తీసుకోవాలని గద్వాల జిల్లా కలెక్టర్ బి,ఎం,సంతోష్ కి వినతిపత్రం అందజేసిన ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అందేబోయిన వెంకటేష్ యాదవ్,ప్రభాకర్,అనంతరం వెంకటేష్ మాట్లాడుతూ..ఎర్రవల్లి మండల పరిధిలో దాదాపు 30,40 చేపల చెరువులు ఉన్నాయి ఆ చెరువుల్లో క్యాట్ పీస్ పెంచుతూ ప్రజల ఆరోగ్యాన్ని క్షీణిప చేస్తున్నారని రాజకీయ పార్టీ ప్రళభ్యంతో ఎలాంటి అనుమతులు లేకపోయినా అదే చెరువులు నిర్వహిస్తున్నారు దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి ఫలితం లేకపోవడంతో ఇటి విషయంపై చాలాసార్లు కూడా పత్రికల్లో వచ్చినప్పటికీ అధికారులు ఎలాంటి స్పందించడం లేదు.కాబట్టి మీరైనా దీనిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఎందుకంటే చాపల చెరువులో కుళ్ళిపోయిన కోడిగుడ్లు,చికెన్ వేస్ట్ వేస్తూ చేపలను పెంచుతున్నారు అలాంటి చేపలనే మళ్లీ బజార్లోకి తీసుకొచ్చి ప్రజలకు అమ్ముతున్నారు చాపలు తిన్న ప్రజలు చాలా అనారోగ్యాలకు గురవుతున్నారు ఎందుకంటే ఇలాంటి పని చేసేవారు ఆంధ్ర వ్యాపారులు అలాంటి వారిపై కఠినమైనటువంటి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి విన్నవించడం జరిగింది.

## డల్లస్ నగరానికి బయలుదేరిన మాజీ ఎమ్మెల్యే

**నాగర్ కర్నూల్ మే 28 ( ప్రజా జ్యోతి ప్రతినిధి) :** నాగర్కర్నూల్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు దంపతులు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం మరియు రజతోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం డల్లస్ లో జరిగే కార్యక్రమానికి కుటుంబ సమేతంగా తరలి వెళ్తున్న నేపథ్యంలో అచ్చంపేట నియోజకవర్గం లోని టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఎయిర్పోర్టులో శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రయాణాన్ని దిగ్విజయంగా ముగించుకొని స్వదేశానికి తిరిగి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ ఎడ్ల నర్సింహా గౌడ్, సీనియర్ నాయకుడు అమినో దిన్, శంకర్ మాదిగ, రంగాపూర్ వెంకటయ్య, శ్రేయోభిలాషులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోని పూర్తి ఆర్థిక అక్షరాస్యతను సాధించాలి

**- బాల్య వివాహాలు నిర్మూలన, ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన**

**- మహిళ సాధికారత కేంద్రం స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ సుమ**

**వనపర్తి ప్రతినిధి, మే 28 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని పూర్తి ఆర్థిక అక్షరాస్యతతో పాటు గ్రామీణ ప్రజలందరూ బ్యాంకులు అందిస్తున్న సేవల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని మహిళా సాధికార శాఖ కేంద్రం ఫైనాన్షియల్ లిట్రసి సుమ అన్నారు. బుధవారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సూచనల మేరకు మహిళా సాధికారిక కేంద్రం అధ్వర్యంలో వనపర్తి మండలంలోని అంకూర్ గ్రామంలో ఉపాధి హామీ కార్మికులకు ఆర్థిక అక్షరాస్యత, బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పొదుపు, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన మొదలగు పథకాల గురించి వివరించారు. ఆర్థిక అక్షరాస్యతను ప్రజల్లో పెంపొందించడానికి ఆర్థిక మోసాలను అరికట్టడానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని పూర్తి



ఆర్థిక అక్షరాస్యతను సాధించాలని కోరారు. సైబర్ క్రైమ్, బాలల చట్టాలు, చైల్డ్ లేబర్, బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. టోల్ ఫ్రీ నెంబర్స్ బాలలకు 1098, సైబర్ క్రైమ్ సంబంధించి 1930, మహిళలకు గృహహింస 181, పోలీస్ 100, వయోవృద్ధులు 14567 టోల్ ఫ్రీ నెంబర్లు వాటి ఉపయోగాల గురించి మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కార్మికులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 3 నుంచి జూన్ 20 వరకు భూ భారతి చట్టం ద్వారా అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

**మహబూబ్ నగర్ మే 28 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ) :** జూన్ 3 నుంచి జూన్ 20 వరకు భూ భారతి చట్టం ద్వారా అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు సన్నాహక ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు తహశీల్దార్ లను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి తహశీల్దార్ లతో వెబెక్స్ నిర్వహించి భూ భారతి రెవెన్యూ సదస్సులు, మీ సేవ ద్వారా వచ్చిన దరఖాస్తుల రేషన్ కార్డు లలో కుటుంబ సభ్యుల చేరిక, ధాన్యం సేకరణ గురించి సమీక్షించారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణకు తహశీల్దార్ గ్రామాల వారీగా షెడ్యూల్ రూపొందించి ఈ రోజు పంపాలని ఆదేశించారు. తహశీల్దార్,డి.టి ఆద్వర్యంలో రెవెన్యూ టీమ్ లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డు లో కుటుంబ సభ్యుల చేరిక,నూతన రేషన్ కార్డు లు రెవెన్యూ ఇన్స్పెక్టర్, తహశీల్దార్ లాగిన్ లో ఉన్న వాటిని వెరిఫికేషన్ చేసి పంపించాలని అన్నారు. మండలాల వారీగా పెండింగ్ వున్న దరఖాస్తులను సమీక్షించారు. ధాన్యం సేకరణ కేంద్రాలను పర్యవేక్షించాలని, ధాన్యం రవాణా, మిల్లు కు తరలింపులో రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.కొనుగోలు కేంద్రం లో వర్షాలకు పడకుండా అన్ని ముందు జాగ్రత్తగా తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ లు స్వయంగా సందర్శించి కొనుగోళ్లు పర్యవేక్షించాలన్నారు. రేషన్ కార్డు దారులకు జూన్ 1 నుండి బియ్యం 3 నెలలకు సంబంధించి కోటా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.

## జిల్లా ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్ బ్లాక్ ఫిల్మ్ వాడకంపై కఠినమైన చర్యలు ఉంటాయి.

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 28 :** జిల్లా పోలీసు అధికారి అయిన జిల్లా ఎస్పీ డి.జానకి. ఆదేశాల మేరకు బుధవారం నాడు మహబూబ్ నగర్ పట్టణంలో ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో కార్లపై నిషేధిత బ్లాక్ ఫిల్మ్ వాడకంపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు. తనిఖీల్లో భాగంగా కారు డోర్ అద్దాలకు బ్లాక్ ఫిల్మ్ వాడుతున్న కార్లను గుర్తించి వాటిపై చట్టరీత్యా జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి మాట్లాడుతూ మోటారు వాహనాల చట్టం ఆర్ టీ ఏ నిబంధనల ప్రకారం కార్ల డోర్ అద్దాలకు బ్లాక్ ఫిల్మ్ వేయడం నేరం అని ఇది ప్రజల భద్రతకు హానికరం. బ్లాక్ ఫిల్మ్ వలన వాహనాలలో కూర్చున్నవారిని వెలుపల నుండి చూడలేకపోవడం వల్ల అనేక నేరాలు జరుగుతున్నాయి. అందువల్ల ప్రజలందరూ ఈ నిషేధాన్ని గౌరవించాలి.

## తెలుగువారి ఆత్మాభిమానం నిలబెట్టింది ఎన్టీఆర్

**వనపర్తి ప్రతినిధి, మే 28 (ప్రజా జ్యోతి):** సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో కూడు గూడు గుడ్డ పేదవాడికి అందాలని తెలుగుదేశం పార్టీ స్థాపించి 9నెలలో అధికారంలోకి వచ్చిన ఘనత ఎన్టీఆర్ ది అని బిఆర్ఎస్ నాయకులు కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా బిఆర్ఎస్ ఆధ్వర్యములో పట్టణ కేంద్రంలోని హనుమాన్ టేకిడి చౌరస్తాలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో కూడు గూడు గుడ్డ పేదవాడికి అందాలని తెలుగుదేశం పార్టీ స్థాపించి 9 నెలలో అధికారంలోకి వచ్చిన ఘనత ఎన్టీఆర్ ది అని కొనియాడారు. సంక్షేమ పథకాలకు ఆద్యుడు నందమూరి తారక రామారావు అని 2 రూపాయలకు కిలో బియ్యం, పేదలకు పక్కా గృహాలు, జనతా వస్త్రాలు, రైతులకు హార్స్ పవర్ కు 50 రూపాయలు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, మహిళా యూనివర్సిటీ, కార్మిక కర్షక, హరిజన, గిరిజన బడుగు బలహీన వర్గాలకు చేయూత అందించిన ఘనత ఎన్టీఆర్ దని పేర్కొన్నారు. ఎన్టీఆర్ తర్వాత తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం ఒక్కడిగా బయలుదేరిన కెసిఆర్ శూన్యంలో సునామి సృష్టించి తెలంగాణ సాధించి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కెసిఆర్ దని అన్నారు. చలనచిత్ర చరిత్రలో రారాజుగా ప్రజల గుండెలలో దైవంగా నిలిచిన ఎన్టీఆర్ ని స్మరించుకోవడం మన బాధ్యత అని అన్నారు.

## ప్రతి చిన్నారికి తప్పనిసరిగా టీకా వేయించాలి

**నాగర్ కర్నూల్, మే 28 ప్రజా జ్యోతి** ప్రతి చిన్నారికి పుట్టిన నాటినుండి 16 ఏళ్ళవరకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా పంపిణీ చేస్తున్న అన్నిరకాల ప్రాణాంతక వ్యాధుల నిరోధకతకు టీకాను వేయించాలని ఇన్చార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే.రవికుమార్ నాయక్ అన్నారు.బుధవారం బిజినపల్లి మండల పరిధిలోని గంగారంలో పల్లె దావఖానను ఆయన ఆకస్మికతనిఖి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో, ముఖ్యంగా ఈ ప్రాంతంలోనీ గిరిజన తండాలలో ప్రత్యేకంగా టీకా వేస్తున్న ప్రతి చిన్నారి యొక్క తల్లిదండ్రులకు టీకాలు వేయుటలో లాభాలను తప్పనిసరిగా వాళ్లకు తెలియజేయాలని అన్నారు.తిరిగి ఇతర టీకాలు ఏ సమయంలో ఇస్తారో సూచించాలని అన్నారు.